

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



సంపుటి 11 | సంచిక 35 | కర్నూలు | గురువారం మార్చి 12 2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే సమస్యల ఆకళింపు

2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు

ఉగాదికి 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశాలు

రానున్న కాలంలో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా చర్యలు

సౌర వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి

కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం




అమరావతి,మార్చి11(శ్రీచక్ర) : సంక్షేమం, అభివృద్ధిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. కలెక్టర్లకు వివిధ అంశాలపై లక్ష్యాలను సీఎం నిర్దేశించారు. అధికారులు-ప్రజా ప్రతినిధుల కార్యక్రమాలపై సీఎం కార్యాచరణ ప్రకటించారు. గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చాం. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చాం. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. ఎక్కడా చిన్న పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశాలు చేయిస్తాం. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ ఛార్జీల భారం వేస్తే.. మేం ట్రూడౌన్ చేశాం. రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం అని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి ప్రభుత్వ విధానాలపై క్లారిటీ ఇస్తున్నామని తెలిపారు. వెల్ఫేర్, డెవలప్‌మెంట్, గుడ్ గవర్నెన్స్ బ్యాలెన్సింగ్ చాలా అవసరమని చెప్పారు. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ ఈరోజు రియాలిటీగా మారుతోందని సీఎం అన్నారు. 'పర్వాలేదు' అనే ఉదాసీనత కూడా చేయాల్సిన పనులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. గతంలో విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారని.. ఇప్పుడు అది ఫలితాన్ని ఇవ్వడంతో 2047వైపు అందరూ చూస్తున్నారని సీఎం అన్నారు.ఈ కాన్ఫరెన్స్‌లో నిర్దిష్టమైన టార్గెట్‌లను ఫిక్స్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈసారి 15 పాయింట్లను ఈ ఏడాది లక్ష్యాల కింద ఇస్తున్నట్లు చెప్పారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని అన్నారు. ఏ సంక్షేమ కార్యక్రమం ఎప్పుడు చేస్తామో ముందే చెబుతామని.. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఈ నెలలో 13వ 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు సీఎం. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్మును జమ చేస్తుందన్నారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులతో కలిసి 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని సమర్థంగా తీసుకెళ్లామని సీఎం తెలిపారు. ఖరీఫ్‌కు ఇప్పటి నుంచే ప్రిపరేటరీ వర్క్ చేయాలని సీఎం సూచించారు. మే 15న నీటిని విడుదల చేస్తున్నామని, ఈ సీజన్లో ముందుగానే నీరు ఇస్తామన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామని చెప్పారు. దివ్యాంగులకు 'ఇంద్రధనస్సు' పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. చరిత్రలోనే తొలిసారి విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ ఛార్జీలను ప్రవేశపెట్టామని.. వినియోగ దారులకు బెనిఫిట్ వచ్చేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యుత్ ఛార్జీలను 39 పైసలు తగ్గిస్తున్నామని.. తద్వారా వినియోగదారులపై భారం భారీగా తగ్గనుందన్నారు. 6 లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలనేది టా÷-గ్గ÷ట్‌గా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని నిర్ణయించామని సీఎం అన్నారు. అయితే ఏడాదిలోనే లక్షా 15వేల మందిని తయారు చేశామన్నారు. ఈ ఏడాది 5 లక్షల మందిని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎస్టోనియా, ఇజ్రాయిల్, సింగపూర్‌లు ఎంట్రపెన్యూర్‌లను తీసుకు వచ్చారని.. ఏపీలో కూడా ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్టు అగ్రిటెక్ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా తేవాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా సీఎం చంద్రబాబు అన్నారు.






# కేంద్రమాజీమంత్రి కావూరి మృతి

అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణం

కావూరి మృతిపై చంద్రబాబు తదితరుల సంతాపం



హైదరాబాద్,మార్చి11(శ్రీచక్ర) తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు తనదైన ముద్ర వేసిన సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు (82) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. కావూరి సాంబశివరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నేతల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఎంపిగా, కేంద్రమంత్రిగా పనిచేశారు. మన్మోహన్ కేబినేట్‌లో మంత్రిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కావూరి మరణం రాజకీయ రంగానికి తీరని లోటుగా పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు నేతలు కావూరి సాంబశివరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కావూరి సాంబశివరావు మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి అత్యంత బాధాకరమని తెలిపారు. మచిలీపట్నం, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసిన కావూరి సాంబశివరావు మరణం తీరని లోటని పేర్కొన్నారు. రాజకీయ, వ్యాపార రంగంలో కావూరిది ప్రత్యేక ముద్ర అని కొనియాడారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు.

# పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని

గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం

అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి

రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు

విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని

కేరళం పర్యటనలో మోడీ ఘాటు విమర్శలు






తిరువనంతపురం,మార్చి11((శ్రీచక్ర) : ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారం టూ రాహుల్ తీరుపై మండపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభిం చారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక ప్రసంగం చేశారు. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వదిలిపెట్టబోం. వారిని ఇండియాకు తీసుకొస్తాం. పశ్చిమాసియా సంక్షోభంలో మిగిలిపోయిన భారతీయులకు తగిన సాయం అందిస్తున్నాం. వాళ్ల క్షేమం, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గల్ఫ్ కంట్రీస్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. మనవారి సేవలు గుర్తించి, తగిన సహాయం అందిస్తున్నాయి అక్కడి ప్రభుత్వాలు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పని చేస్తున్నాయి.

# అగ్నిప్రమాదంపై విచారణ

ఆదేశించిన హోంమంత్రి అనిత

అమరావతి,మార్చి11 :అమరావతిలోని వెలగపూడి అగ్నిప్రమాదం ఘటనపై హోంమంత్రి అనిత విచారణకు ఆదేశించారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా? లేదా కుట్ర కోణం దాగి ఉందా? అనే అంశాలపై విచారణ చేపట్టాలన్నారు. ఘటనాస్థలంలో సమీప పొలం నుంచి మంట వచ్చిందని ఎల్ అండ్ టీ ప్రతినిధులు చెప్పారు. పొలంలో గడ్డి పేర్చి నిప్పుపెట్టిన ఆనవాళ్లను చూపించారు. అమరావతిలో వెలగపూడి సీడ్ యాక్సిస్ రోడ్డు వద్ద భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన మంటలు చెలరేగి ఎల్ అండ్ టీ సంస్థకు చెందిన ఎ÷-లాస్టిక్ పైపులు దగ్ధమయ్యాయి. భారీగా మంటలు ఎగసిపడటంతో పరిసరాల్లో దట్టంగా పొగ అలముకొంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి అయితే ఘటనపై అనుమానాలు రావడంతో విచారణకు ఆదేశించారు.



# అమరావతిలో భారీ అగ్నిప్రమాదం

ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో పైపులు దగ్ధం

సకాలంలో మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది

అమరావతి,మార్చి11(శ్రీచక్ర) రాజధాని ప్రాంతంలో అగ్నిప్రవ వాదం కలకలం రేపింది. వెలగపూడి ఎన్ 9 జంక్షన్ వద్ద ఉన్న ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో బుధవారం మంటలు చెలరేగాయి. అక్కడ నిల్వ ఉంచిన భారీ పైపులు ఒక్కసారిగా మంటలకు ఆహుత య్యాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో ఆ ప్రాంతం మొత్తం పొగతో కమ్ముకుంది. పెద్ద ఎత్తున పొగలు ఎగసిపడటం గమనించిన స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం అందిం చారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. భారీ మంటలు ఎగసిపడటంతో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా చర్యలు చేపట్టారు. ÷ర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పైపులు, ఇతర సామగ్రి ఉండటంతో మంటలు అదుపు చేయడం కొంత కష్టంగా మారినట్లు అధికారులు చెబుతు న్నారు. మరోవైపు అగ్నిప్రమాదం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే భారీగా నిల్వ ఉంచిన పైపులు కాలిపోవడంతో ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు. మంటలు ఎలా చెలరేగాయన్నదానిపై అధికారులు విచారణ ప్రారంభించారు. షార్ట్ సర్క్యూట్ కారణమా లేక ఇతర కారణాల వల్లా అగ్ని ప్రమాదం జరిగిందా అనే కోణంలో పరిశీలిస్తున్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా పోలీసులు నిలిపివేశారు. ఎలాంటి ప్రమాదాలు మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చే వరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడే మోహరించి చర్యలు కొనసాగిస్తున్నారు.

# డ్వాక్రా ఉత్పత్తులకు ప్రమోషన్

కలెక్టర్లకు సిఎం చంద్రబాబు సూచన

అమరావతి,మార్చి11(శ్రీచక్ర) డ్వాక్రా ఉత్పత్తులను ప్రమోట్ చేయాలని కలెక్టర్లను ఎపి సిఎం చంద్రబాబు ఆదేశించారు. బుధవారం కలెక్టర్లతో నిర్వహించిన భేటీలో 'ప్రొడక్ట్ పర్ఫెక్షన్' అంశంపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ డ్వాక్రా ఉత్పత్తులను 'స్వయం' బ్రాండ్ పేరుతో ప్రమోట్ చేస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అమూల్ తరహాలో స్వయం బ్రాండ్ ద్వారా మార్కెటింగ్ చేయాలని చెప్పారు. డ్వాక్రా, మెప్మా ఉత్పత్తులకు స్వయం పేరిట బ్రాండింగ్.. లోగో ఏర్పాటు చేశామన్నారు. మల్టీ బిలియన్ డాలర్ల కంపెనీ తరహాలో బ్రాండింగ్‌కు కృషి చేయాలని కోరారు. అమూల్ తరహాలోనే సహకార విధానంలో మార్కెటింగ్ జరగాలన్నారు. డ్వాక్రా మహిళలు రుణాలను తప్పకుండా తిరిగి చెల్లిస్తారని, వారికి రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తాయి అని చంద్రబాబు తెలిపారు.



# సంపాదకీయం

## జెన్ జీ పైనే ఆశలన్నీ...

సౌత్ ఏషియాలో ఓ శక్తివంతమైన కొత్త రాజకీయ శక్తి ఆవిర్భావాన్ని చూస్తోం ది. జనరేషన్ జెన్ అనే యువతరంగం. విరామం లేని, డిజిటల్‌గా మమేకమై, అసహన తరం. స్మార్ట్ ఫోన్‌లు, సోషల్‌మీడియా, గ్లోబల్ కనెక్టివిటీ యుగంలో ఆవిర్భవించిన ఈ తరం దశాబ్దాలుగా ఆధిపత్యం చెలాయించిన రాజకీయ స్తబ్దత, అవినీతి, వంశపారంపర్య అధికార వ్యవస్థలను అంగీకరించడానికి సిద్ధంగా లేదు. నేపాల్‌లో ఈ మధ్య జరిగిన ఎన్నికలు ఈ తరం మార్పునకు ఓ అద్భుతమైన ఉదాహరణ. బాలేంద్ర షా విజయం, యువత నడిపే రాజకీయ ఉద్యమం విస్తరణ నేపాల్ సాంప్రదాయ రాజకీయ వ్యవస్థను కూల్చివేసింది. అదే సమయంలో, బంగ్లాదేశ్‌లో జరిగిన పరిణామాలు విద్యార్థుల నేతృత్వంలో జరిగిన ప్రయోగం నిరసనలను రాజకీయ శక్తిగా మరల్చడంలో విఫలమైంది. నేపాల్‌కు విరుద్ధమైన కథ ఇది. ఈ కథనాలు పెద్ద ప్రశ్నను లేవనెత్తుతున్నాయి. జనరేషన్ జెన్ భారతదేశంతో సహా దక్షిణాసియా అంతటా రాజకీయాలను పునర్నిర్మించగలదా. నేపాల్‌లో ఈ మధ్య జరిగిన ఎన్నికలు ఓ రాజకీయ భూకంపం వంటివే. దశాబ్దాలుగా నేపాల్ రాజకీయం సాంప్రదాయ పార్టీలు, అనుభవజ్ఞులైన నాయకుల ఆధిపత్యంలో సాగేవి. నేపాలీ కాంగ్రెస్ వర్గాలు, కె.పి.శర్మ ఓలి వంటి ప్రముఖుల నేతృత్వంలో కమ్యూనిస్ట్ గ్రూప్‌ల మధ్య రాజకీయ అధికారం ఊగిసలాడింది. 2008లో రాచరిక వ్యవస్థ రద్దయి గణతంత్ర రాజ్యాంగం ఆమోదం పొందినా, వ్యవస్థ మారలేదు నేపాల్ లో రాజకీయ వ్యవస్థ ఒక ఉన్నత వర్గం నుంచి మరో ఉన్నత వర్గానికి బదలీ అయిందని చాలామంది నేపాలీ పౌరులు భావించారు. అవినీతి, కుంభకోణాలు, వర్గపోరు, దీర్ఘకాలిక అస్థిరత ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఫలితంగా జనాభాలో పెద్ద సంఖ్యలో ఉన్న యువ నేపాలీల నిరాశ నిస్పృ?పహలు తారస్థాయికి చేరాయి. నేపాల్‌లో జనరేషన్ జెన్ కొత్త తరహా రాజకీయాలను కోరింది- పారదర్శకంగా, జవాబుదారీగా, దేశపాలనను నియంత్రించిన పాలకులనుంచి విముక్తి పొందింది. ఇందుకు సోషల్ మీడియా ప్రధాన సాధనంగా మారింది. కార్యకర్తలు నిరసనలు నిర్వహణకు, సమాచారాన్ని పరస్పరం పంచుకోవడానికి, రాజకీయ సంకేతాలను అనూహ్యమైన వేగంతో సమన్వయం చేయడంలో వీలు కల్పించింది. డిజిటల్ లాండ్ స్కేప్ నేపాలి యువతలో కొత్తరాజకీయ చైతన్యాన్ని సృష్టించడంలో కీలకం అయింది. పట్టణాలలోని కార్యకర్తలు, విద్యార్థులు, యువ నిపుణులను శక్తివంతమైన సమష్టి శక్తిగా ఏకంచేసింది. ఈ పరిణమాలనుంచి బాలేంద్ర షా అనే యువ తరంగం ఉద్భవించాడు. అందరూ బాలెన్ అని పిలిచే, రాపర్, ఇంజనీర్, ఆతర్వాత కాలంలో ఖాట్మండు మేయర్ అయిన బాలేంద్ర షా, సాంప్రదాయ రాజకీయ తరగతికి పూర్తి భిన్నంగా ప్రాతినిధ్యం వ్యవహరించాడు. యువకుడు, నిష్కపటంగా మాట్లాడేవాడు కావడం సాంకేతిక పరిజ్ఞానం కలిగిన అతడు నేపాల్ పట్టణ యువత ఆకాంక్షలను నేరుగా తీర్చాడు. అతడి ఆవిర్భావం దశాబ్దాలుగా నేపాల్‌పై ఆధిపత్యం సాగించిన పాత రాజకీయ సంస్కృ?కతి నీరుగారిపోయింది. బాలెన్ షా రాజకీయ విజయం యాదృచ్ఛికం కాదు. అతడి ప్రచారం యువత నిరసన శక్తిని సమర్థంగా ఉపయోగించుకుంది. దానిని ఒక వ్యవస్థీకృత ఎన్నికల ఉద్యమంగా మార్చింది. సోషల్ మీడియా కీలక పాత్ర, అట్టడుగు వర్గాల సమీకరణ, సుపరిపాలన, అవినీతి నిరోధక సంస్కరణలతో కేంద్రీకృతమైన సందేశంతో బాలేంద్ర షా, అతని మిత్రులు నేపాల్‌లో రాజకీయ పార్టీలకు దీటైన ప్రత్యామ్నాయాన్ని నిర్మించడంలో విజయం సాధించారు. నేపాల్ ఎన్నికల ఫలితాలు సాంప్రదాయ రాజకీయ ఉన్నత వర్గాలపట్ల ప్రజల సంతృప్తిని ఎత్తిచూపాయి. దశాబ్దాలలో మొదటిసారిగా, నేపాల్ ప్రధాన పార్టీల దీర్ఘకాలిక ఆధిపత్యం, యువత క్రియాశీలతతో తలెత్తిన కొత్త రాజకీయశక్తినుంచి తీవ్రమైన సవాలు ఎదుర్కొంది. షా విజయం ఒకప్పుడు నిరసనల ద్వారా తమ కోపాన్ని వ్యక్తం చేసిన తరం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చింది. బిఎన్‌పి పునరాగమనం, ప్రభుత్వ మార్పును సూచిస్తున్నా, యువత ఆశించిన పరివర్తనను అది పాదుకొల్పలేదు. బంగ్లాదేశ్ అనుభవం నిరసన ఉద్యమాలను స్థిరమైన రాజకీయ సంస్థలను మార్చడంలో ఎదురయ్యే ఇబ్బందులను చెప్పక చెబుతోంది. నేపాల్, బంగ్లాదేశ్‌లలో ఎదురైన విభిన్నమైన ఫలితాలు, యువత రాజకీయాల గురించి ఓ ప్రాథమిక సత్యాన్ని వివరిస్తాయి. సామూహిక నిరసనలు, రాజకీయ వ్యవస్థలను సవాల్ చేయగలవు కానీ, మార్చలేవు. విశ్వసనీయమైన నాయకత్వం, స్పష్టమైన దృక్పథం, ఎజెండాతో నిసనలు రాజకీయ ఉద్యమాలుగా పరిణామం చెందకపోతే, ఉన్న వ్యవస్థ స్థానే కొత్త వ్యవస్థను నిర్మించలేవు. నేపాల్‌లోని జనరేషన్ జెడ్ తిరుగుబాటు యువతశక్తిని ఎన్నికల రాజకీయాల్లో ప్రవేశపెట్టగల నాయకుడిని తయారు చేయడం వల్లే విజయవంతం అయ్యాయి. అతి పెద్ద దేశం, ఎన్నో రాజకీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు లోతైన సంస్థాగత నెట్ వర్క్, ఆర్థిక వనరులు కలిగి ఉంటాయి. అవి కొత్త ఉద్యమాలను కష్టతరం చేస్తాయి. భారతదేశంలో ఎన్నికల రాజకీయాలకు విస్తృత స్థాయిలో అట్టడుగు స్థాయినుంచి సమీకరణ, సంస్థాగతంగా సంకీర్ణపరమైన నిర్మాణం అవసరం. ఇంకా కులం, మతం, భాష, ప్రాంతీయ గుర్తింపులతో కూడిన విస్తృతమైన సామాజిక వైవిధ్యం, తరచు రాజకీయ సమీకరణలను విచ్ఛిన్నం చేస్తుంది. యువత క్రియాశీలత జాతీయ దృష్టిని ఆకర్షించినా, ఆ శక్తి ఏకీకృత రాజకీయ ఉద్యమంగా మార్చడం సవాల్‌గా మిగిలిపోతుంది. అయినా, భారతదేశంలో జనరేషన్ - జెడ్ రాజకీయ తరంగాన్ని తక్కువగా అంచనా వేయలేం. యువ ఓటర్లు నిర్మాణాత్మక ఎన్నికల కూటమిగా మారుతున్నారు. రాజకీయ పార్టీలు, తమ అజెండాలు, నాయకత్వాలను నిర్మించడంలో యువ ఓటర్ల డిమాండ్లను ప్రతిబింబించేలా మార్చుకోవచ్చు. డిజిటల్ సమీకరణతో అట్టడుకు స్థాయి యువత ఆధారిత ఉద్యమం ఉద్భవిస్తే, భారతదేశ రాజకీయ దృశ్యం సమర్థవంతంగా పునర్మాణం కాదలదు.

## మండలానికి ఇద్దరు ఎంఈఓలు

- అయినా సమాచారం ఇవ్వరు!..
దగ్గర పడుతున్న పదో తరగతి పరీక్షలు
ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి
ఆఫీసుల్లో దొరకరు- ఫోన్లు ఎత్తరు .
కాజులూరు మండలంలో విద్యాశాఖ అధికారుల పరిస్థితి ఇది







కాజులూరు, మార్చి 11( శ్రీచక్ర) పదవతరగతి పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో కాజూలూరు మండలానికి అధికారికంగా ఇద్దరి ఎంఈఓ లు ఉన్నప్పటికీ విద్యా శాఖకు సంబంధించి సమాచారం ఇవ్వడంలో వీరు నిర్లక్ష్య ధోరణితోటి వ్యవహరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల మార్చి 16 నుండి ఏప్రిల్ 1 తారీఖు వరకు జరగనున్న పదవ తరగతి, అలాగే మార్చి 16 తారీకు నుండి 28వ తారీకు వరకు ఓపెన్ ఇంటర్, ఓపెన్ పదవ తరగతి పరీక్షలకు మండలంలో ఏర్పాట్లు విషయంలో ఎటువంటి సమాచారం వీరు నుంచి రాలేదు కదా పత్రికా విలేఖరిగా తనుబాద్యతో సమాచాకోసం ఆఫిసుకు వెళితే ఎంఈఓ కార్యాలయంలో వీరు ఇద్దరూ లేకపోవడంతో ఇప్పటివరకు సమగ్రమైన సమాచారం సేకరేకరించలేకపోవడం దురదృష్టకరం. అయినా ఫోన్లో అయినా సంప్రదిద్దాం అంటే ఫోన్లు రింగ్ అవుతాయి కానీ ఫోన్లు ఎత్తరు ఇది కాజులూరు మండలంలో విద్యాశాఖాది కారులుగా పనిచేస్తున్నగా 1 డి.డేవిడ్,2 పి.జాన్ లు పరిస్థితి. కాజులూరు మండల పరిధిలో 11 ప్రభుత్వ పాఠశాలు, మరో 5 ప్రైవేటు పాఠశాలు ఉన్నాయి . అయితే ఆయా పాఠశాల నుంచి ఎంతమంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు హాజరవుతున్నారో అధికారులనుంచి కచ్చితమైన సమాచారం లేదు.అసలు మండల పరిధిలో జరిగే పదవతరగతి పరిక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు ఉందా? లేదా?అన్న సమాచారం అయితే ఇప్పటి వరకూ లేదు.ఇక్కడ జరోగే ఈ పరీక్షా కేంద్రాలలో సిట్టింగ్, ఫర్నిచర్లు, త్రాగునీరు, టాయిలెట్స్, మెడికల్, అన్ని సదుపాయాలు ఉన్నాయా లేవా అని ఇన్విజిరేటర్లు, బీప్ సూపర్టెంట్లు ఏర్పాటు చేసుకునే విదంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మాస్ కాపింగుకు తావు లేకుండా పకడ్బందీ గా పరీక్షలు నిర్వ హించేందుకు ప్రతి సెంటర్కు ఒక స్పెషల్ ఆఫీసర్ ని నియమిస్తూ ప్రభుత్వ అధికారులు సన్నహాలు మూమ్మరం చేస్తున్న సందర్భంలో ఆవివరాలుపై ఇప్పటి వరకూ కచ్చితమైన సమాచారం కాజులూరు మండలంలో అధికారులు అడిగినా చెప్పడానికి అందుబాటులో లేరు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపే ఈపరీక్షలు సజావుగా నిర్వహించేలా చేయాలన్న ఆలోచన ఉందో లేదో తెలియడంలేదు.జిల్లాలో పదవ తరగతి పరీక్షలు గత సంవత్సరం కంటే ఈ సంవత్స రం అధిక శాతం ఉత్తీర్ణత సాధించే విదంగా జిల్లా ఉన్నతాధికారులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నప్పటికీ ఇక్కడ మండల స్థాయిలో ఎంఈఓల్లో చలనం లేకపోవడం విశేషం.

## వంట గ్యాస్ కొరతపై జరుగుతున్న అసత్య ప్రచారం అవాస్తవం: బిజెపి రాష్ట్ర నేత డా. ఏలూరి రామచంద్రారెడ్డి



మార్కాపురం మార్చి 11 ( శ్రీ చక్ర) మార్కాపురం: రాష్ట్రంలో వంట గ్యాస్ కొరత ఏర్పడిందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో అపోహలు కలిగించే విధంగా కొన్ని రాజకీయ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. దేశంలో వంట గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, కాంగ్రెస్ వంటి పార్టీలు కృత్రిమ కొరత సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ప్రజలు ఈ విధమైన అపోహలను నమ్మకుండా వాస్తవాలను గుర్తించాలని ఆయన కోరారు. గల్ఫ్ యుద్ధం కారణంగా భారత్ లో గ్యాస్ ఇబ్బందులు తలెత్తుతాయని గ్రహించి కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుందని ఆయన అన్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశ అవసరాలకు మించి ఇంధన నిల్వలను సమకూర్చిందని, అవసరమైనప్పుడు ఉపయోగించుకునేలా ప్రత్యామ్నాయ మార్గాలను కూడా సిద్ధంగా ఉంచిందని ఆయన తెలిపారు. దేశ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల రాష్ట్ర.మహాసభలను.విజయవంతం చేయాలి



మార్కాపురం మార్చి 11 (శ్రీ చక్ర)మార్కాపురం :మున్సిపల్ .పారిశుద్ధ్య కార్మికుల రాష్ట్ర మహాసభలు ఈ నెల 16, 17, 18 తేదీలలో రాజమండ్రిలో నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసీన్ తెలిపారు. ఈ సందర్భంగా మార్కాపురంలో మహాసభ ప్రచారార్థంగోడపత్రికను ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు అందె నాసరయ్య , ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి షేక్ ఖాసిం , యూనియన్ నాయకులు నాగయ్ వెంకటేశ్వర్లు,యేసురాజు, వాసు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుత మున్సిపల్పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రిటైర్మెంట్ వయస్సును 60 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాలకు పెంచాలనికోరారు. సేవలో ఉండగా మరణించిన మున్సిపల్ కార్మికు కుటుంబాలకు ఉపాధి కల్పించే విధంగా వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.రాజమండ్రిలో జరగనున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులను నాయకులు పిలుపునిచ్చారు.

## శాలివాహన సంఘం ఆధ్వర్యంలోఘనంగా మొల్ల జయంతి కార్యక్రమంసబ్ కలెక్టర్ ను ఆహ్వానము పలికిన ..శాలివాహనం కుమ్మర సంఘం నాయకులు



మార్కాపురం మార్చి 11 ( శ్రీచక్ర)మార్కాపురం కమిటీ.తొలి తెలుగు కవయిత్రిగా చిరస్మరణీయ స్థానం పొందిన కవయిత్రి మొల్ల గారి(ఆతుకూరి మొల్లమాంబ జయంతిని 13/3/2026 తేదీన మార్కాపురం తర్లు పాడు రోడ్డులో గల మున్సిపల్‌పార్కుదగ్గర మొల్లమాంబ.జయంతి కార్యక్రమా న్ని.ఘనంగా నిర్వహించబోతున్న శాలివాహన కుమ్మర సంఘం మార్కాపురం కమిటీ సభ్యులు ఈ సందర్భంగా మార్కాపురం జాయింట్ కలెక్టర్ ని కలిసి మొల్లమాంబ జయంతి హాజరుకావాలని కోరిన మార్కాపురం శాలివాహన కుమ్మర సంఘం మార్కాపురం కమిటీ.. ఆయన వెంటనే స్పందిస్తూ మీ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని ఆయన తెలిపారు . దీంతో కుమ్మరి సభ్యులందరూ వారికి ధన్యవాదాలు తెలిపారు.

## కొండపల్లి రోడ్డు లో చలివేంద్రం ఏర్పాటుచేసిన గోగులమూడి

మార్కాపురం మార్చి 11 ( శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని కొండపల్లి రోడ్డు లో చలివేంద్రాన్ని ప్రారంభించిన. గోగులముడి. వెంకటరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు లో ఎంతోమంది కాలినడకన ప్రయాణం చేస్తుంటారని వారికి దాహం తీర్చేందుకే చలివేంద్రాన్ని ప్రారంభించామని ఆయన అన్నారు . ప్రతి ఒక్కరూ వేసవిలో విరిగా.చలివేంద్రాలు.ప్రారంభించాలని .మానవత్వాన్ని.చాటుకోవాలని ఆయన అన్నారు.వారికి.నంది యూత్.సభ్యులు.హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు అలాగే చుట్టుపక్కల నివసిస్తున్న వారు కృతజ్ఞతలు తెలియజేశారు



## రామచంద్రపురం పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా :మమ్మా ఈనెల 17 న ఆర్డీవో మమ్మా బాధ్యతలు



రామచంద్రపురం, మార్చి 11( శ్రీచక్ర)రామచంద్రపురం పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా పి ఎ సి సమగ్ర శిక్ష , రామచంద్రపురం ఆర్డీ వో (ఇంచార్జి)జి.మమ్మా ని ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర వ్యాప్తంగాఈ నెల 17 నాటికి పుర పాలక సంఘం కౌన్సిల్ ఐదేళ్ల కాల పరిమితి ముగుస్తుంది. ఈ నేపథ్యంలో ఆయా పురపాలక సంఘాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రామచంద్రపురం పురపాలక సంఘం చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి తోపాటు కౌన్సిల్ పదవి కాలం ఈనెల 17 మంగళవారంతో ముగుస్తుంది. దీంతో కౌన్సిల్ సభ్యులను, చైర్ పర్సన్, వైస్ చైర్మన్,కో ఆప్షన్ సభ్యులు లను ఘనంగా సత్కరించి వీడ్కోలు చెప్పనున్నారు. 17 వ తేదిన కౌన్సిల్ బాధ్యత పూర్తిగా ప్రత్యేక అధికారి చేతిలోకి వెళ్ళనుంది.దీంతో మునిసిపల్ ప్రత్యేక అధికారిగా జి.మమ్మా బాధ్యతలు చేపట్టనున్నారు.

## ప్రతి మహిళ హెచ్ . పి. వి. వ్యాక్సిన్ వేసుకోవాలి





జీలుగుమిల్లి మార్చి 11 (శ్రీ చక్ర) మహిళలలో పెరుగుతున్న గర్భాశయ క్యాన్సర్ ను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ను బుధవారం జీలుగుమిల్లి మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతులకు మరియు మహిళలకు ముందస్తుగా ఈ ప్రమాదకర వ్యాధి నుండి ఈ వ్యాక్సిన్ ద్వారా రక్షించవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి స్త్రీ హెచ్ .పి వి .వ్యాక్సిన్ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సురేష్ .ఎమ్మార్వో వెంకటేశ్వరరావు .ఎంపీడీవో వెంకటలక్ష్మి. కూటమి నాయకులు మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు

## బ్రాహ్మణ.అర్చక..సంఘం..అధ్యక్షులుగా రెంటచింతల మధుసుధనా శర్మబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శిగా. ఏకగ్రీవంగా శ్రీ శ్రీపతి అప్పనాచార్యులు



మార్కాపురం మార్చి 11 (శ్రీ చక్ర)మార్కాపురం .శ్రీశ్రీశ్.ఆదిశంకరాచార్య బ్రాహ్మణ పురోహిత అర్చక రిత్విక సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలలో అధ్యక్షులుగా మిత్రులు శ్రీ రెంటచింతల మధుసూదన శర్మ , సంఘ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మిత్రులు శ్రీ శ్రీపతి అప్పనాచార్యులు గార్లకు దుశ్యాలను వేసి పూలమాలతో సత్కరించటం జరిగింది... ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి ఒంగోలు పార్లమెంటు కన్వీనర్ మేడవరం మల్లికార్జున శర్మ తో పాటు పెద్దలు మాజీ ధర్మకర్త తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ బొడిచర్ల అర్జున్ రావు గారు.. శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం ధర్మకర్త చక్కిలం నారాయణరావు గారు.. మురళి గారు, పలువురు బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొనడం జరిగింది. సమర్థవంతంగా పనిచేసేబ్రాహ్మణ సమాజ సేవలో మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని, సంఘం అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయడం జరిగింది..

# గ్యాస్ సిలిండర్ల కొరతను ఆసరాగా చేసుకుని సైబర్ మోసాలు

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, మార్చి 11 (శ్రీచక్ర): ప్రస్తుతం చోటు చేసుకుంటున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరతను ఆసరాగా చేసుకుని కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రజలను భయపెట్టి గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోతుందని వెంటనే బుకింగ్ చేయాలి, ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయి. వంటి తప్పుడు సందేశాలు పంపిస్తూ సైబర్ మోసాలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం తెలిపారు. సోషల్ మీడియా, ఫోన్ కాల్స్, మెసేజ్‌లు లేదా నకిలీ లింక్‌ల ద్వారా గ్యాస్ సబ్సిడీ, గ్యాస్ బుకింగ్ ప్రత్యేక డిస్కౌంట్ ల పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయన్నారు. ఇలాంటి సందేశాలు వచ్చినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు.గ్యాస్ సిలిండర్ బుకింగ్ కోసం అధికారిక గ్యాస్ ఏజెన్సీ యాప్‌లు లేదా అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలి. తెలియని వ్యక్తులు పంపే లింక్‌లపై క్లిక్ చేయకూడదు. ఫోన్ ద్వారా అడిగినా ఓటీపీ , బ్యాంక్ వివరాలు, యూపీఐ పిన్ వంటి గోప్యమైన సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదు. సోషల్ మీడియాలో వచ్చే నకిలీ ఆఫర్లు, తప్పుడు ప్రచారాలను నమ్మకూడదు.ఎవరైనా సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.in? వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి , సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు

# బాల్య వివాహాలు, సైబర్ మోసాలు, మహిళల భద్రత పై అవగాహన




కర్నూలు, మార్చి 11 (శ్రీచక్ర): బాల్య వివాహాలు, సైబర్ మోసాలు, మహిళల భద్రత పై పోలీసులు అవగాహన పెంపొందించేందుకు గ్రామాలు, పాఠశాలలు మరియు సమావేశాల ద్వారా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా పోలీసు అధికారులకు సూచించారు.ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీసు అధికారులు గ్రామాలు, పాఠశాలలు సందర్శిస్తున్నారు. ర్యాలీల ద్వారా, గ్రామ సభలు , సమావేశాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్యంగా పోలీస్ సేవలపై, ఎంఖీూ కాల్స్ ప్రాముఖ్యత, విద్యార్థినులకు మహిళల భద్రత, సైబర్ మోసాల నుండి జాగ్రత్తలు, రోడ్డు భద్రత నియమాల గురించి వివరించారు. అదే విధంగా శక్తి యాప్, డయల్ 112 , చైల్డ్ లైన్ 1098, సైబర్ హెల్ప్ లైన్ 1930 టోల్ ఫ్రీ నంబర్ల వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, డ్రగ్స్ దుష్ప్రభావాలు, బాల్య వివాహాల నిరోధ చట్టం, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, మహిళలపై జరిగే నేరాలపై కూడా విద్యార్థులకు వివరించారు.

# ప్రతిభకు ప్రశంసలు అందుకుంన్న కాజులూరు విద్యార్థులు




కాజులూరు, మార్చి 11( శ్రీచక్ర)జాతీయస్థాయి సైన్స్ దినోత్సవం సందర్భంగా కాజులూరు విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు పలువురు ప్రశంసలు అందుకున్నారు.ఈమేరకు జిల్లా స్థాయి విజ్ఞాన వారోత్సవాలలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏ. పి. ఎస్. పి. క్వార్టర్స్ కాకినాడ నందు జరిగిన పోటీలలో పి. ఎమ్. జిల్లా ఉన్నత పాఠశాల కాజులూరు నుండి సైంటిస్ట్ మోనో యాక్షన్ విభాగం నుండి ప్రథమ స్థానంలో బేబీ జాహ్నవి, పోస్టర్ ప్రెజెంటేషన్ విభాగంలో జెస్సీ ప్రథమ స్థానంలోనూ బహుమతులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవరచుకోవడంతో పాటు శాస్త్రీయ వైఖరులు పెంపొందించుకోవాలి పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన గైడ్ టీచర్ చింతా నారాయణ మూర్తిని, విజేతలను పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, కమిటీ సభ్యులు మండల విద్యాశాఖాధికారులు డేవిడ్, జాన్ లు పాఠశాల స్టాఫ్ సెక్రటరీ హరినాథ్ సైన్స్ ఉపాధ్యాయులు సత్య ప్రసాద్, సుజాత, రాజ రాజేశ్వరి, గీతా కృష్ణవేణి సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మీకామేశ్వరి ,శ్రీనివాసరావు, బాషా తదితరులు అభినందించారు




# గ్లకోమా పట్ల అప్రమత్తంగా ఉందాం.. చూపును కాపాడుకుందాం:జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్







కర్నూలు, మార్చి 11 (శ్రీచక్ర): గ్లకోమా పట్ల అప్రమత్తంగా ఉండి, చూపును కాపాడుకుందామని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. బుధవారం ప్రపంచ గ్లకోమా వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ కంటి ఆసుపత్రి నుండి రాజవిహార్ సెంటర్ వరకు నిర్వహించిన వాకథాన్ ర్యాలీని జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి, కర్నూలు సంయుక్త ఆధ్వర్యంలో "ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు" మార్చి 8 నుండి మార్చి 14 వరకు ఘనంగా ప్రారంభమయ్యాయన్నారు. ఈ సంవత్సరం "గ్లకోమా రహిత ప్రపంచం కోసం ఐక్యమవ్వండి" అనే నినాదంతో ఈ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. గ్లకోమా (నీటి కాసులు) అనేది కంటి చూపును హరించే నిశ్శబ్ద శత్రువు అని, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అంధత్వాన్ని నివారించవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. 40 ఏళ్లు పైబడిన వారు, కుటుంబంలో గ్లకోమా చరిత్ర ఉన్నవారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.భాస్కర్, కంటి వైద్యశాల సూపరింటెండెంట్ డా.సత్యనారాయణ రెడ్డి, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డా.యుగేందర్ రెడ్డి, జిల్లా అందత్వ నివారణ అధికారి డా.హిమబిందు, సుశీల నేత్రాలయ తరపున డా.సుధాకర్ రావు, డా.నేహా ,మోడరన్ ఐ హాస్పిటల్ తరపున డా.రాజశేఖర్, డా.అనిల్ కుమార్, రిటైర్డ్ సూపరింటెండెంట్ డా.గిడ్డయ్య , ఎఓం సభ్యులు డా.రామచంద్ర నాయుడు ,డా.నాగ సురేష్, డా.రాధిక, డా.పుష్పలత, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, వైద్యాధికారులు,పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో స్వచ్ఛ కార్యకర్త అవసరం

## విద్యార్థులను స్వచ్ఛతకు బ్రాండ్ అంబాసిడర్‌లుగా తీర్చిదిద్దాలి:నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





కర్నూలు, మార్చి 11 (శ్రీచక్ర): నగరాన్ని 'స్వచ్ఛ నగరం'గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఇంట్లో ఒక స్వచ్ఛ కార్యకర్త అవసరమని, విద్యార్థుల నుంచే మార్పుకు శ్రీకారం చుట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నగరంలోని పాఠశాల, కళాశాలల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షన్ మార్గదర్శకాల్లో భాగంగా విద్యాసంస్థల నిర్వాహకులు, విద్యార్థుల పాత్రలను కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను స్వచ్ఛ సైన్యంగా తీర్చిదిద్దాలని సూచించారు. నగరానికి మెరుగైన ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రతి విద్యాసంస్థలో మరుగుదొడ్లు, డస్ట్‌బిన్‌లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, తడి?పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించడం, హోం కంపోస్టింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు, మెప్మా సిబ్బంది ద్వారా ప్రజల్లో విస్తృతంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించి మార్పు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి స్వచ్ఛత నియమాలు పాటించే ఇక్కడి పౌరులు, ఇక్కడ ఉన్నప్పుడు వాటిని పాటించకపోవడం బాధాకరమన్నారు. ప్రతి పౌరుడి భాగస్వామ్యంతో నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దవచ్చని, అందరూ సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి నాగ ప్రసాద్ బాబు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి కల్యాణ మండపం, అన్నా క్యాంటీన్ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి : ఎమ్మెల్యే కోనేటి



ఆదిమూలం సత్యవేడు,మార్చి11(శ్రీచక్ర):సత్యవేడులో టిటిడి కల్యాణ మండపం, అన్నా క్యాంటీన్ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సత్యవేడు లో పర్యటించి టిటిడి కల్యాణ మండపం, అన్నా క్యాంటీన్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన కోరిక మేరకు సత్యవేడు లో టిటిడి కల్యాణ మండపం నిర్మిస్తున్నందుకు ఎమ్మెల్యే ఆదిమూలం టిటిడి వారికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే అన్నా క్యాంటీన్ పనులు చివరిదశకు చేరుకుంటుండడం సంతోషంగా ఉందని, మిగిలిన పనులు కూడా త్వరగా పూర్తి చేస్తే ప్రారంభోత్సవం చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ ప్రాంతంలోని పేద ప్రజలు కోసం చేపడుతున్న ఈ రెండు కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగుతుండడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నవ దంపతులకు ఎమ్మెల్యే దీవెనలునత్యవేడు మండలం సిరునంబుదూరు కు చెందిన కొత్త దంపతులకు బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దీవెనలు అందించారు. టీడీపీ నేత కాటయ్య తో కలిసి ఎమ్మెల్యే సిరునంబుదూరు లోని నూతన దంపతుల ఇంటికి చేరుకుని కొత్తగా పెళ్లైన జంట చిలక గోరింకల్లా, అష్ట ఐశ్వర్యాలు పొంది, ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళ చల్లగా ఉండాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దీవించారు. ఈ కార్యక్రమంలో డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు,రమణ,భరణి, అధికారులు, ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు..,

**అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతి భావి భారత విద్యార్థులకు స్ఫూర్తి..,-ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ ఎంబేటి. వెంకట కృష్ణయ్య**



కోట -మార్చి 11 (శ్రీ చక్ర):డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర భావి భారత పౌరులకు స్ఫూర్తిదాయకమని అంబేద్కరిస్ట్, ఆర్వి ఫౌండేషన్ చైర్మన్ ఎంబేటీ వెంకట కృష్ణయ్య పేర్కొన్నారు. ఏప్రిల్ నెలలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర పై బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించామన్నారు.కోట మండలంలోని కోట బాలురు,కోట బాలికలు,గూడలి, ఊనుగుంటపాలెం, చిట్టేడు,కొత్తపాలెం,కొక్కుపాడు, వంజివాక,ఉత్తమ నెల్లూరు, పెద్దగోవిందపల్లి ప్రభుత్వం ఉన్నత పాఠశాలకు చెందిన 8,9 తరగతి విద్యార్థులకు కోట పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ వ్యాసరచన పోటీల కార్యక్రమం నిర్వహించారు.ఈ వ్యాసరచన పోటీల్లో మండలంలోని 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి దాదాపు 200 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 10:30 నుంచి 11:30 వరకు జరిగిన ఈ వ్యాసరచన పోటీల్లో బాల, బాలికలు ఆసక్తికరంగా ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ వెంకటకృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని అన్నారు. నేటి ఆధునిక యుగంలో ఉరుకుల పరుగుల జీవితంలో శాస్త్ర సాంకేతిక రంగాలకి పరిమితం కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆదర్శ ప్రాయులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్ర తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైఉందన్నారు.పదవతరగతి పరీక్ష ఫలితాలు అనంతరం జిల్లా స్థాయి అధికారులు చేతులు మీదుగా ప్రతిభా పురస్కారం, వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందించడంజరుగుతుందన్నారుఅంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాల ప్రాతిపదికను ఏర్పడిన ఆర్ వి ఫౌండేషన్ విద్యలో ప్రతిభావంతులను ప్రోత్సహించడానికి 2026 నుంచి ఆర్.వి ఫౌండేషన్ ప్రతిభ పురస్కారాలను అంబేద్కర్ వర్ధంతి డిసెంబర్ 6 సందర్భంగా ప్రకటించడం జరిగింది అన్నారు. 2026 ఏప్రిల్ లో అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని కోట,వాకాడు,చిట్టమూరు, చిల్లకూరు మండలాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిభ నగదు పురస్కారాలను ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందచేస్తామన్నారు. ఈ క్రమంలో 2025- 26 విద్యా సంవత్సరానికి ఈ నాలుగు మండలాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు కు ఆర్ వి ఫౌండేషన్ ఒక్కొక్కరికి 5000 రూపాయలు నగదును అందించడం జరుగుతుంద న్నారు.అలాగే కోట మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 8,9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నేడు అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహిచామన్నారు.ఈ వ్యాసరచన పోటీల్లో ప్రతి పాఠశాలలో మొదటి బహుమతి 3000,రెండవ బహుమతి 1000 రూపాయలు,ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు .పదవతరగతి పరీక్ష ఫలితాలు అనంతరం జిల్లా స్థాయి అధికారులు చేతులు మీదుగా ప్రతిభా పురస్కారం,వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందించడంజరుగుతుందన్నారుప్రతిభా పురస్కారాలు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని నెలకొల్పడానికి,వ్యాసరచన పోటీలు అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను తెలుసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నదే ఆర్ వి ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమానికి కోట మండల విద్యాశాఖ అధికారి మస్తానయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి,అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు,బాలు రావు కోట బాలుర ఉన్నత పాఠశాల అధ్యాపక అధ్యాపేకర బృందం అందించిన సహాయ సహకారాలు వెలకట్టలేనిమన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ వి ఫౌండేషన్ సభ్యులు తిరవటూరు శ్రీనివాసులు,సుబ్రహ్మణ్యం,పాకం. చెన్నకేశవులు,దర్శి మస్తానయ్య, అవినాష్,నాగరాజు,బలరాం,కోటి, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి స్థలం ఏర్పాటు కేటాయించాలి...,

**డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రంను అందజేసిన తిమ్మనాయుడు పాలెం గ్రామపెద్దలు...,**

కోట : మార్చి 11 (శ్రీ చక్ర):కోట మండలంలోని తిమ్మనాయుడు పాలెం పంచాయతీలో ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత సంతకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఉత్తరం వైపు ఉన్న స్థలాన్ని దేవాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి స్థలం కేటాయించాలని బుధవారం కోట తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ అల్లం మల్లిఖార్జున రావు కు ఆ గ్రామ పెద్దలు వినతిపత్రంను అందజేశారు. అనంతరం ఆ దేవస్థానం కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలనుండి దేవస్థానంకు అన్నీ ఆ స్థలాన్ని ఉపయోగించుకుంటున్నామని తెలిపారు.ప్రస్తుతం కొంతమంది ఆ స్థలంను అక్రమంగా ఆక్రమించుకుని దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఆ స్థలం ప్రభుత్వానికి చెందినదని తెలియజేస్తూ సంబందించిన రెవిన్యూ అధికారులు స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్థులును విచారించి దేవస్థానం ప్రహరీ గోడ నిర్మాణానికి స్థలం కేటాయించేవిధంగాచూడాలని కోరారు.సదరు మొత్తం దేవస్థానంనకు చెందిన స్థలంను సర్వే చేస్తామనిదేవస్థానంకమిటీసభ్యులుకు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్త మల్లాపు.రమేష్,మూర్తి ఆనంద కృష్ణ మూర్తి, మల్లాపు.శోభన్,మల్లాపు.రవీంద్ర,మూర్తిబాబు,మైలాంగం కోటయ్య, తిరగబత్తెన.ప్రసాద్,మాజీ సర్పంచ్ మగ్రి.నాగభూషణం, నాగేళ్ల.కోటేశ్వరరావు,యగ్రమతి ప్రసాద్,కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు ఉన్నారు.



# ఎన్డీయేకు జై కొట్టిన జగన్



విజయవాడ, మార్చి 11, జాతీయస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి చర్చకు వచ్చింది. ఆ పార్టీ ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. జాతీయస్థాయిలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో లోక్సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. ఇండియా కూటమి అంతా ఈ తీర్మానానికి మద్దతు ప్రకటించింది. తృణమూల్ కాంగ్రెస్ సైతం తమ మద్దతు పై ప్రకటన చేసింది. దీనిపై పార్లమెంట్లో చర్చ జరగనుంది. ప్రభుత్వ సమాధానం తర్వాత ఓటింగ్ నిర్వహిస్తారు. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసానికి మద్దతు ఇస్తుందా? వ్యతిరేకిస్తుందా అనేది హాట్ టాపిక్. ఒక విధంగా ఇది ఆ పార్టీకి సంక్లిష్ట సమస్య. అవిశ్వాసానికి మద్దతు ఇస్తే బిజెపి ఆగ్రహానికి గురికాక తప్పదు. ఒకవేళ వ్యతిరేకిస్తే మాత్రం జాతీయస్థాయిలో ఆ పార్టీకి స్నేహితులు అనేవారు కరువు అవుతారు.వైసీపీ నిర్ణయంపై హాట్ డిస్కషన్.. ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి 21 మంది కూటమి ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరంతా ఎన్డీఏ కు మద్దతుగా ఉంటారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నలుగురు ఎంపీలు ఉన్నారు. కచ్చితంగా వీరు ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి. పోనీ తెలంగాణలో కెసిఆర్ పార్టీకి ఎంపీలు ఉన్నారా అంటే లేరు. దీంతో ఆ పార్టీకి వచ్చిన ఇబ్బందులు ఏమీ లేవు. 17 మంది ఎంపీలకు గాను చెరి సగం ఎంపీలు కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి పంచుకున్నాయి. ఎంఐఎం కు ఒక్క ఎంపీ ఉన్నారు. అయితే ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం ఏంటి అనేది హాట్ టాపిక్.గతంలో ఉపరాష్ట్రపతి త పాటు స్పీకర్ ఎన్నికల సమయంలో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇచ్చింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తాజాగా జగన్మోహన్ రెడ్డి తన పాత కేసుల విషయంలో బెంగళూరు వేదికగా కీలక చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వచ్చాయి. మద్యం కుంభకోణం, వివేకానంద రెడ్డి హత్య కేసు, జగన్ పై ఉన్న పాత కేసులు తెరపైకి వస్తున్న నేపథ్యంలో.. జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా ఎన్డీఏకు మద్దతుగా నిలుస్తారన్న వారే అధికం. పార్టీ ఎంపీలతో ఇప్పటికే సమావేశం నిర్వహించారు జగన్మోహన్ రెడ్డి. సూత్రప్రాయంగా ఎన్డీఏకు మద్దతు ఇచ్చేందుకు ఒక నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఒకవైపు బిజెపి భాగస్వామిగా ఉన్న కూటమికి వ్యతిరేకంగా ఉంటూనే.. తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉన్న ఎన్డీఏకు జగన్మోహన్ రెడ్డి మద్దతు తెలపడం మాత్రం జాతీయస్థాయిలో హాట్ టాపిక్ అవుతోంది. ఇది ఆ పార్టీకి ఇబ్బందికరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# పార్టీ తోడు లేకుంటే మీరంతా ఎక్కడ.. చంద్రబాబు క్లాస్?!

విజయవాడ, మార్చి 11, (న్యూస్ పల్స్)టీడీపీ అధినేత చంద్రబాబు. వివాదాస్పదంగా మారిన ఎమ్మెల్యేలకు తనదైన శైలిలో చెక్ చెప్పారు. అందరూ బుద్ధిగా ప్రవర్తించాలని లేకుంటే వేటు తప్పదని స్వీట్ గా హెచ్చరించారు. ప్రజలు కూటమి సర్కార్ పై నమ్మకముంచి గెలిపించారని.. లేదంటే మీరంతా ఎక్కడుండేవారు గుర్తుచేసుకోవాలన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, తాను, పవన్ కల్యాణ్.. కలిసికట్టుగా సాగుతుంటే.. మీరు మాత్రం లేనిపోని వివాదాలతో కాలం గడుపుతున్నారని హెచ్చరించారు.చంద్రబాబు అసెంబ్లీ వేదికగానే ఎమ్మెల్యేలకు ఏకమొత్తంగా క్లాస్ ఇచ్చేశారు. ఎవరికివారు తామే బలవంతులం అనుకుంటున్నారని, అలా అయితే 2019లో ఎందుకు పరాజయం పాలయ్యారో ఆలోచించుకోవాలని చురకలు అంటించారు. తాను, పవన్ కళ్యాణ్, మోడీ ముగ్గురు కలిస్తేనే ప్రజలు విశ్వసించి ఓట్లేశారని, ఈ కూటమి సజావుగా సాగేందుకు నాయకులు కూడా కలిసి ఉండాలని తేల్చి చెప్పారు. అంతేకాదు, ఎవరైనా తమకు సొంత బలం ఉంటుందని అనుకుంటే తనకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.కూటమిలో ఉన్న పవన్, మోడీ, తాను ప్రజలకు మరింత చేరువ అవుతున్నామని, క్షేత్రస్థాయిలో నాయకులు కీచులాడుకోవడం వస్తే అది వారికే నష్టమని వ్యాఖ్యానించారు. కలివిడిగా ఉంటేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. అలాకాదని అనుకుంటే అప్పుడు తెలుస్తుందని పరోక్షంగా హెచ్చరించారు. కూటమిగా ఉండాల్సిన అవసరం అందరికీ ఉంటుందని వ్యాఖ్యానించారు.నేతలు తమంత వారు లేరని భావిస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వివాదాలు కూడా అదేవిధంగా కొనసాగుతున్నాయి. గతం నుంచి వివాదాలకు దిగుతున్న నేతలు కొందరు అయితే, కొత్తగా మరికొందరు వివాదాలకు కేంద్రంగా మారుతున్నారు. దీంతో పైస్థాయిలో కూటమి నాయకుల మధ్య ఐక్యత ఉన్నప్పటికీ, గ్రౌండ్ లెవెల్లో మాత్రం ఒకింత ఇబ్బందికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.

## పొంగులేటిని వెంటాడుతున్న గులాబీ దళం

ఖమ్మం, మార్చి 11, (న్యూస్ పల్స్)తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని గులాబీ పార్టీ నేతలు వెంబడిస్తున్నారు. వదల బొమ్మాళి అన్నట్టుగా ఆయన గురించి రకరకాల ఆరోపణలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే శ్రీనివాసరెడ్డి కుమార్ రెడ్డి మీద ఆరోపణలు వచ్చాయి. ఆయన సింగపూర్ నుంచి నిషేధిత వస్తువులను దిగుమతి చేసుకున్నారని విమర్శలు వినిపించాయి.ఈ సంఘటన తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీద గులాబీ పార్టీ తీవ్రంగా దృష్టి సారించింది. అప్పట్లో ఆయన కంపెనీల మీద ఐటి అధికారులు దాడులు చేసిన నేపథ్యంలో.. ఈ వ్యవహారాన్ని గులాబీ పార్టీ తీవ్రంగా ప్రచారం చేసింది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ముసలం తెస్తున్నారని ఆరోపణలు చేసింది. సరిగ్గా దీపావళికి ముందు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గులాబీ పార్టీ నేతలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ నేతల అక్రమాలకు సంబంధించి ఆటం బాంబులు పేలబోతున్నాయని హెచ్చరించారు. అయితే పొంగులేటి చేసిన వ్యాఖ్యలు తగ్గట్టుగా సంచలన వ్యవహారాలు ఏవీ వెలుగులోకి రాలేదు.ఇక ఇప్పుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న రాఘవ కన్స్ట్రక్షన్ కంపెనీకి సంబంధించి ఒక కీలక విషయాన్ని గులాబీ నేతలు బయటికి తీసుకొచ్చారు. రాజేంద్రనగర్ ప్రాంతంలో రాఘవ కన్స్ట్రక్షన్ కంపెనీ అక్రమంగా కంకర క్రషింగ్ చేపడుతోందని ఆరోపించారు.

# కేడర్ లో అసంతృప్తి..

కాకినాడ, మార్చి 11, జనసేన పార్టీఆవిర్భావ దినోత్సవం అంటే ఆ పార్టీ కేడర్కు ఒక పండగ. అణచివేతను ఎదిరించి, ప్రశ్నించే గొంతుకగా పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో, ఈసారి పిఠాపురం వేదికగా జరిగే వేడుకలు రాజకీయంగా పెను సంచలనం సృష్టిస్తాయని అందరూ భావించారు. కానీ, అనూహ్యంగా పార్టీ అధిష్టానం ఈ వేడుకలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం జనసైనికులను తీవ్రఆగ్రహానికి గురిచేసింది.రాష్ట్ర రాజకీయాల్లో జనసేన గ్రాఫ్ పెరుగుతున్న తరుణంలో, ఈ నెల 14న పిఠాపురంలో జరగాల్సిన పార్టీ ఆవిర్భావ సభ రద్దు కావడం చర్చనీయాంశంగా మారింది. స్వయంగా అధినేత పవన్ కల్యాణ్ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఈ సభ పార్టీ బలోపేతానికి ఒక దిక్సూచిలా మారుతుందని కేడర్ ఎంతో ఆశగా ఎదురుచూసింది. కానీ, ప్రస్తుత నిర్ణయం కార్యకర్తల ఉత్సాహంపై నీళ్లు చల్లిందనే చెప్పాలి.పార్టీ అధికారికంగా చెబుతున్న ప్రధాన కారణం సభ్యత్వ నమోదు. ఇప్పటివరకు దాదాపు 8.70 లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదు గడువు రేపటితో ముగియాల్సి ఉన్నా, లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ గడువును పొడిగించే ఆలోచనలో అధిష్టానం ఉంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని నిరూపించుకోవాలంటే గణాంకాలు ముఖ్యం కాబట్టి, సభ ఏర్పాట్ల కంటే సభ్యత్వాలపైనే పూర్తి దృష్టి పెట్టాలని పవన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే సభ రద్దు వెనుక ఇతర బలమైన కారణాలున్నాయని సమాచారం. సభ్యత్వ నమోదుతో పాటు మరికొన్ని అంశాలు కూడా ఇందుకు దోహదం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. వేలాదిగా తరలివచ్చే కేడర్కు ఎండ దెబ్బ తగలకుండా చూడటం అధినేత బాధ్యతగా భావిస్తున్నారు. రాష్ట్రంలో జరిగిన కల్తీ పాలు, బాణాసంచా పేలుడు ఘటనలు పార్టీ వర్గాల్లో కొంత ఆవేదనను నింపాయి. ఇలాంటి సమయంలో భారీ వేడుకలు నిర్వహించడం సబబు కాదని పార్టీ భావించి ఉండవచ్చు. పిఠాపురం పవన్ కల్యాణ్ సొంత నియోజకవర్గం కావడంతో, అక్కడ ఎలాంటి అపశ్రుతులు జరగకూడదని, అత్యంత పకడ్బందీగా మరోసారి పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి.జనసేన పార్టీకి భావోద్వేగాలే బలం. పవన్ కల్యాణ్ పిలుపు కోసం ఎదురుచూసే లక్షలాది మంది యువత, పిఠాపురం వేదికగా ఆయన ఇచ్చే పొలిటికల్ స్పీచ్ కోసం సిద్ధమయ్యారు. పార్టీని బలోపేతం చేసే క్రమంలో ఇలాంటి భారీ బహిరంగ సభలు కార్యకర్తల్లో కొత్త జోష్ నింపుతాయి. ఇప్పుడు సభ రద్దు కావడంతో, క్షేత్రస్థాయిలో కేడర్ డీలా పడిపోయింది. పార్టీ బలోపేతం ముఖ్యమే కానీ కార్యకర్తల ఆత్మీయ కలయిక కూడా అంతే ముఖ్యమనేది సగటు జనసైనికుడి ఆవేదన.నిర్ణయం కఠినంగా ఉన్నా, పార్టీ దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా పవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. సభ రద్దుతో వచ్చిన అసంతృప్తిని పోగొట్టాలంటే, సభ్యత్వ నమోదులో రికార్డు సృష్టించడమే కాకుండా, త్వరలోనే మరో భారీ మేనిఫెస్టో సభ లేదా ప్లీనరీ లాంటి కార్యక్రమాన్ని ప్రకటించాల్సిన అవసరం ఉంది.

# లిక్కర్ స్కాంలో ఆస్తుల అటాచ్

విజయవాడ, మార్చి 11, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ లో ఈడీ దూకుడు పెంచింది. మాజీ సీఎం జగన్ తరపున పనులు చక్కబెట్టారన్న ఆరోపణలున్న వారిని ఈడీ పిలిచి ప్రశ్నిస్తోంది. ఇప్పటికే వెయ్యి కోట్ల మనీలాండరింగ్ ను గుర్తించినట్లుగా చెప్పి నాలుగు వందల కోట్లకు పైగా ఆస్తులను అటాచ్ చేసింది. సిట్ దర్యాప్తుపై వైసీపీ తీవ్ర విమర్శలుచేసింది. అసలు మద్యం స్కామే లేదని అంతా సృష్టిస్తున్నారని ఆరోపించింది. కానీ ఈడీ దర్యాప్తుపై మాత్రం నోరు మెదపడం లేదు. ఎందుకు మౌనంగా ఉంటున్నారు? ఆంధ్రప్రదేశ్ మద్యం స్కాంలో జరిగిన సుమారు రూ. 4,000 కోట్ల కుంభకోణం కేసులో ఈడీ తన పట్టును బిగిస్తోంది. ఏకంగా రూ. 441.63 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది. ఇందులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి, బూనేటి చాణక్య, వాసుదేవరెడ్డి వంటి వారి స్థిరాస్తులు, బ్యాంక్ నిల్వలు ఉన్నాయి. ఇప్పటివరకు దాదాపు రూ. 1,048 కోట్ల మేర ముడుపులు చేతులు మారినట్లు ఈడీ నిర్ధారించింది. మద్యం తయారీదారుల నుంచి బలవంతంగా నగదు, బంగారం వసూలు చేశారని, ఆ సొమ్మును షెల్ కంపెనీల ద్వారా మళ్లించారని దర్యాప్తు సంస్థ గట్టి ఆధారాలు సేకరించింది.గతంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ దర్యాప్తు చేపట్టినప్పుడు వైఎస్సార్సీపీ నేతలు తీవ్రంగా స్పందించాయి. అదంతా రాజకీయ కక్ష సాధింపు అని, టీడీపీ ప్రభుత్వం కావాలనే అబద్ధపు కేసులు సృష్టిస్తోందని ఆరోపించాయి. కానీ, ఇప్పుడు ఈడీ రంగంలోకి దిగి ఆస్తులను జప్తు చేస్తున్నా, నోటీసులు జారీ చేస్తున్నా వైఎస్సార్సీపీ అగ్రనాయకత్వం నుంచి ఆ స్థాయిలో ఖండనలు రావడం లేదు. సిట్ను విమర్శించినట్లుగా ఈడీని విమర్శించలేకపోవడం వెనుక పెద్ద రాజకీయ వ్యూహం , భయం దాగి ఉన్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. కేంద్ర దర్యాప్తు సంస్థ అయిన ఈడీని నేరుగా టార్గెట్ చేస్తే అది ఢిల్లీ స్థాయిలో రివర్స్ అవుతుందనే ఆందోళన వైఎస్సార్సీపీలో కనిపిస్తోందని చెబుతున్నారు. అందుకే సిట్ను రాష్ట్ర ప్రభుత్వ విభాగంగా ముద్ర వేసి తిట్టగలిగిన వారు, ఈడీ దగ్గరకు వచ్చేసరికి మౌనంగా ఉండిపోతున్నారు. ఈడీ తన దర్యాప్తులో మనీ లాండరింగ్ ఆధారాలతో చర్యలు తీసుకోవడం వైఎస్సార్సీపీకి గట్టి ఎదురుదెబ్బ. కేవలం రాజకీయ ఆరోపణలైతే ప్రజల్లో సానుభూతి పొందవచ్చు, కానీ వందల కోట్ల ఆస్తులను జప్తు చేయడం, నగదు లావాదేవీలను సాక్ష్యాలతో సహా చూపడం వంటివి ప్రజల్లో పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తాయి. ఈ స్కామ్లో ఇప్పటికే జగన్ కు అత్యంత సన్నిహితులుగా వ్యవహరించిన వారిని పిలిచి ప్రశ్నించారు ఈడీ అధికారులు. ఐదేళ్ల పాటు వైసీపీ హయాంలో పూర్తి స్థాయిలో చక్రం తిప్పిన మాజీ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, జగన్ వ్యక్తిగత పీఏ కృష్ణమోహన్ రెడ్డి వంటి వారిని పిలిపించి.. గత పదేళ్ల బ్యాంక్ స్టేట్మెంట్లు, పాన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న ఆస్తుల డాక్యుమెంట్లను తీసుకున్నారు. జగన్కు మరో అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన విజయవాడ జిల్లా జైలులో ఉన్న ఏ1 నిందితుడు రాజ్ కేసిరెడ్డిని కోర్టు అనుమతితో విచారించి కీలక వాంగ్మూలాన్ని నమోదు చేశారు. సమాచారం ఆధారంగానే ప్రస్తుతం ఇతర అధికారులకు, రాజకీయ అనుచరులకు నోటీసులు వెళ్తున్నాయి. ఈ అంశంపై విమర్శలు గుప్పించడం కన్నా. ..సైలెంట్ గా ఉండటమే మంచిదని వైసీపీ భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది.

# ఒంగోలులో ఆటో డ్రైవర్ నిజాయితీ..

## రూ.30 లక్షల బంగారం అప్పగింత..

ఒంగోలు,ప్రకాశం జిల్లా ఒంగోలులో ఓ ఆటో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నారు. ప్రయాణికులు ఆటోలో మర్చిపోయిన సుమారు రూ.30 లక్షల విలువైన బంగారు ఆభరణాలను పోలీసులకు అప్పగించి ఆదర్శంగా నిలిచారు. ఈ ఘటనతో ఆటో డ్రైవర్పై ప్రశంసల వర్షం కురుస్తోంది. వివరాల్లోకి వెళితే.. విజయవాడకు చెందిన సుబ్బారావు తన కుటుంబంతో కలిసి ఒంగోలు వచ్చారు. ఈ క్రమంలో ఓ ఆటో ఎక్కి గమ్యస్థానంలో దిగారు. అయితే, హడావిడిలో రూ.30 లక్షల విలువైన బంగారు నగలు ఉన్న బ్యాగును ఆటోలోనే మర్చిపోయారు. కాసేపటికి విషయం గుర్తించిన సుబ్బారావు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.మరోవైపు ప్రయాణికులు దిగి వెళ్లిన తర్వాత ఆటో డ్రైవర్ నాగేశ్వరరావు తన వాహనంలో బ్యాగును గమనించారు. అది తన ఆటోలో ప్రయాణించిన వారిదేనని భావించి, వారి కోసం సమీప ప్రాంతాల్లో వెతికారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో నేరుగా ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు వెళ్లి బ్యాగును పోలీసులకు అప్పగించారు.పోలీసులు బ్యాగును తెరిచి చూడగా అందులో బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే సుబ్బారావుకు సమాచారం ఇచ్చి, నగలను ఆయనకు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు.. పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో నాగేశ్వరరావు నిజాయితీని మెచ్చి సత్కరించారు. ఇదే తరహాలో మరో ఘటనలో ప్రయాణికులు మర్చిపోయిన బంగారాన్ని అప్పగించిన ఆటో డ్రైవర్ ఖలీల్ను కూడా ఎస్పీ అభినందించారు.

# ‘నిద్రమత్తు వదలండి.. క్షేమంగా ఇంటికి చేరండి”

## అర్ధరాత్రి హైవేలపై వినూత్న ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం నిర్వహించిన ప్రకాశం & మార్కాపురం జిల్లా పోలీసులు

ఒంగోలు,రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రయాణికుల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా పోలీసులు మరియు మార్కాపురం జిల్లా పోలీసులు వినూత్నంగా ‘ఫేస్ వాష్ అండ్ గో’ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లకు చెందిన అధికారులు మరియు సిబ్బంది జాతీయ, రాష్ట్ర రహదారులపై తెల్లవారుజామున 1:00 గంటల నుండి 4:30 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దీర్ఘదూర ప్రయాణం చేసే డ్రైవర్లు అలసట కారణంగా నిద్రమత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, పోలీసులు హైవేలపై వాహనాలను నిలిపి డ్రైవర్లను ముఖం కడుక్కోవాలని, కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలని మరియు టీ తాగి తాజాగా ప్రయాణం కొనసాగించాలని సూచించారు. డ్రైవింగ్ చేసే సమయంలో తమ కుటుంబ సభ్యులను గుర్తు చేసుకుని అప్రమత్తంగా వాహనాలు నడపాలని, వేగ పరిమితులను పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఇలాంటి వినూత్న కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# పరకామణి అక్రమాలపై సిఐడి, ఏసీబీ విచారణ జరపాలి-భూమన



తిరుపతి ,టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుమల పరకామణి లెక్కింపులో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. 2024 అక్టోబర్ 6న సీనియర్ అసిస్టెంట్ ఎస్. కృష్ణ కుమార్ పరకామణి రిజిస్టర్లో డబ్బుల నమోదులో అక్రమాలకు పాల్పడ్డాడు. సుమారు 950 విదేశీ కరెన్సీ నోట్లను (100 డాలర్లు) తక్కువ విలువగా చూపించి టీటీడీకి అప్పగించాడు. అసలు విలువ సుమారు రూ.87.21 లక్షలు కాగా, ఎఫ్ఐఆర్లో రూ.6.74 లక్షల దుర్వినియోగం మాత్రమే చూపించారని అన్నారు. అక్టోబర్లో జరిగిన ఘటనపై 2025 మార్చి 14న మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదు కావడం విడ్డూరమని అన్నారు.ఈ ఆలస్యంతో నిందితుడు అరెస్టు కాకుండా సుప్రీం కోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందాడు. పరకామణి ఉద్యోగి పెంచలయ్యపై 24 సార్లు బంగారం దొంగతనం ఆరోపణలు ఉన్నప్పటికీ కఠిన చర్యలు లేవు. అతని వద్ద 555 గ్రాముల బంగారం, 117 గ్రాముల వెండి దొరికినట్లు సమాచారం. గతంలో రవి కుమార్ 800 డాలర్ల దొంగతనం కేసులో పెద్ద వివాదం చేశారు. తన తప్పుకు ప్రాయశ్చిత్తంగా రవి కుమార్ రూ.100 కోట్ల విలువైన ఆస్తులు టీటీడీకి రాసిచ్చాడు . ప్రస్తుతం జరుగుతున్న పెద్ద ఎత్తున అవినీతిపై ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందనేది నా ప్రశ్న. బి.ఆర్. నాయుడు నేతృత్వంలోని టీటీడీ పాలకమండలి శ్రీవారి ఆభరణాలు, కానుకలకు రక్షణ కల్పించడంలో విఫలమైంది . తిరుమలలో భక్తుల మరణాలు, గోమాతల మరణాలు, నెయ్యి కొరత తీవ్ర ఆవేదనకు గురి చేస్తుంది పరకామణిలో జరుగుతున్న అక్రమాలపై సిఐడి, ఏసీబీ తో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు..

# యుద్ధం ఎఫెక్ట్...

## మామిడి రైతుల విలవిల

విజయవాడ, మార్చి 11, దేశ విదేశాల్లో తెలుగు వాళ్లు ఎక్కడున్నా మార్చి నెల రాగానే మామిడి కాయలే గుర్తొస్తాయి. తెలుగు వాళ్లే కాదు.. విదేశీయులు కూడా మన మ్యాంగోల కోసం ఎదురు చూడాల్సిందే..! ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లోని పలు ప్రాంతాల నుంచి ప్రతి ఏటా విదేశాలకు టన్నుల కొద్దీ మామిడి ఎగుమతి అవుతూ ఉంటుంది. అందులోనూ.. కృష్ణా జిల్లా నూజివీడు మామిడికి ఫుల్ డిమాండ్.. నూజివీడు రసాలు పేరు చెప్తే నోరూరాల్సిందే.. అందుకే.. ఇక్కడి నుంచి దేశ విదేశాలకు మన మామిడి ఎగుమతి అవుతుంది. దేశ విదేశాల్లోనూ మన మామిడి మస్తు గిరాకీ ఉండడంతో వ్యాపారులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తారు. అయితే.. ఇదంతా గతేడాది వరకు.. ఇప్పుడు సీన్ మారిపోయింది. నూజివీడు మామిడి దిగుబడి భారీగా వచ్చే అవకాశం ఉన్నా.. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోంది. వార్ కారణంగా ఎగుమతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఎగుమతి దారులకు ఈసారి ఆర్డర్స్ భారీగా ఉన్నాయి. కానీ.. ఇరాన్, ఇజ్రాయెల్ వార్.. మామిడి ఎగుమతిపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే.. అమెరికా, యూరప్, గల్ఫ్ దేశాలకు మామిడి పండ్లు ఎక్కువగా ఆకాశ మార్గంలోనే ఎగుమతి అవుతుంటాయి. కానీ.. యుద్ధం కారణంగా ఇప్పటికే.. కొన్ని ఫ్లైట్స్ రద్దు కావటం, కొన్ని ఎయిర్వేస్లు ఛార్జీలు పెంచడం లాంటి పరిణామాలు ఇబ్బందిగా మారుతున్నాయి. ఆయా దేశాల్లో మామిడికి భారీగా డిమాండ్ ఉన్నా.. దానికి తగ్గట్టుగా ఎగుమతి చేయలేకపోతున్నామని ముంబైకి చెందిన ఎక్స్పోర్ట్ నిర్వాహకులు సమీర్ చెప్తున్నారు.వార్ ఎఫెక్ట్ నూజివీడు మామిడికి ఇబ్బందులు తెచ్చి పెడితే.. మహబూబ్నగర్ జిల్లా మామిడి రైతులను తెగుళ్లు సర్వనాశనం చేస్తున్నాయి. తీపి ఫలాలు పండించే కొల్లాపూర్ మామిడి రైతులకు నాలుగేళ్లుగా చేదు ఫలాలు ఎదురవుతున్నాయి. ప్రతికూల వాతావరణం, పలు రకాల తెగుళ్ల కారణంగా దిగుబడి గణనీయంగా తగ్గుతోంది. కాయలతో నిండుగా కనిపించాల్సిన మామిడి చెట్లు.. వాడిపోయిన పూతలతో దర్శనమిస్తున్నాయి. ఎకరాలకు ఎకరాలు కాత, పూత లేక రైతులు ఆందోళనకు గురవుతున్నారు. లక్షల పెట్టుబడితో ఏడాదంతా సాగు చేస్తే.. చివరికి చీడ, పీడలతో కూడిన చెట్లే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్ మామిడికి ప్రతి ఏటా ఫుల్ డిమాండ్ ఉంటుంది. ఈ క్రమంలోనే.. ఈ ఏడాది సుమారు 35వేల ఎకరాల్లో మామిడి పంట పండింది. నేల స్వభావం, నీటి లక్షణాలతో కొల్లాపూర్ మామిడికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. దేశీయంగా ఎంతో గుర్తింపు ఉన్న కొల్లాపూర్ మామిడి.. అమెరికా, మలేషియా, అరబ్, యూరప్ దేశాలకు ఎగుమతి అవుతుంది. కానీ.. గత నాలుగేళ్లుగా కొల్లాపూర్ మామిడి రైతులను తెగుళ్ల కష్టాలు వెంటాడుతున్నాయి. నల్లతామర, తేనేమంచు, బూడిద తెగుళ్లు మామిడి పూతను పట్టి పీడిస్తున్నాయి. వాతావరణ మార్పులతో పూత, కాత దెబ్బ తినడం మామిడి రైతులకు ఇబ్బందిగా మారింది.మొత్తంగా.. ఒకవైపు.. కృష్ణా జిల్లా నూజివీడు మామిడికి ఇజ్రాయెల్-ఇరాన్ వార్ శనిలా మారితే.. మహబూబ్నగర్ జిల్లా కొల్లాపూర్ మామిడిని తెగుళ్ళు, వాతావరణ మార్పులు పట్టి పీడిస్తు?న్నాయి. ఫలితంగా.. మామిడి రైతులను ఆదుకునేందుకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు



# 'ప్రజా ప్రతినిధులుగా చేసిన అభివృద్ధి పనులే గుర్తింపునిస్తాయి'

## ఎంపీడీఓ జమలారెడ్డి




బూర్గంపహాడ్, మార్చి 11 : పంచాయతీల్లో ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలను తెలుసుకుని ఆ పనులను పూర్తి చేసినప్పుడే ప్రజల్లో వారి సేవలు మరింత గుర్తింపునిస్తాయని బూర్గంపహాడ్ ఎంపీడీఓ జమలారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో 18 పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూతనంగా సర్పంచ్, ఉప సర్పంచ్‌లుగా పదవులు చేపట్టిన వారంతా మూడు నెలల కాలంలో ఆయా పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో తమవంతు పాత్ర పోషిస్తున్నారన్నారు. పంచాయతీల్లో జరిగిన అభివృద్ధిని సమాజానికి చాటి చెప్పే విషయంలో జర్నలిస్టుల పాత్ర కూడా ఎంతో గొప్పదన్నారు. ప్రజల సమస్యలను జర్నలిస్టులు అధికారుల దృష్టికి తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి సర్పంచులు, ఉప సర్పంచులు కృషి చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు.అనంతరం మండలంలోని ఆయా పంచాయతీల సర్పంచ్, ఉప సర్పంచులు మాట్లాడుతూ పదవులను అలంకరించిన తామంతా పంచాయతీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేలా చూస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి పంచాయతీలకు వచ్చిన నిధులను గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఖర్చు చేస్తూ పంచాయతీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నామన్నారు. పంచాయతీల్లో తాము చేసే అభివృద్ధి కార్యక్రమాలను జర్నలిస్టులు పత్రికల ద్వారా ప్రజలకు చూపుతుండటం ఎంతో అభినందనీయమన్నారు. ముందుగా ఎంపీడీఓ జమలారెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులను ప్రెస్ క్లబ్ బాధ్యులు, కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్, మోరంపల్లిబంజర్, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, లక్ష్మీపురం మేజర్ పంచాయతీల సర్పంచులు మందా నాగరాజు, బానోతు సుభద్ర, బానోతు సరోజ, బాదం వెంకటేష్ రెడ్డితో పాటు మిగతా పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, గుడ్డేటి ప్రవీణ్, గౌరవ అధ్యక్షుడు తోకల మోహన్‌రావు, ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు కొండారెడ్డి, కోశాధికారి గోడపర్తి రాంబాబు, ఉపాధ్యక్షుడు మందపాటి వెంకటరెడ్డి, సభ్యులు మారుడి చంద్రశేఖర్‌రెడ్డి, జిక్కిరెడ్డి మల్లారెడ్డి, పోలిన రామకృష్ణ, అన్వేష్‌రాజు, తేజావత్ గాంధీ, పల్లంటి రమేశ్, కందుకూరి శ్రీనివాసచారి, రాము, దుద్దుకూరి మురళి, వీబీ చారి పాల్గొన్నారు.

# కావూరి సాంబశివరావు మృతికి కేటీఆర్ సంతాపం



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర జౌళి శాఖ మాజీ మంత్రి కావూరి సాంబశివరావు మృతికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కావూరితో గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కావూరి ఆత్మ శాంతించుగాక అని పేర్కొన్నారు.2013లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో జౌళిశాఖ మంత్రిగా ఉన్న కావూరిని తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గానికి ఆహ్వానించానని కేటీఆర్ చెప్పారు. నాడు కావూరి కేవలం నియోజకవర్గాన్ని సందర్శించడం మాత్రమేగాక పవర్ లూమ్ పరిశ్రమకు తన మద్దతు తెలిపారని చెప్పారు

# కాంగ్రెస్ పార్టీ నాయకులు మమ్మల్ని అవమానిస్తున్నారు : ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



హైదరాబాద్ : కాంగ్రెస్ సర్కార్‌పై సీపీఐ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ మిత్రధర్మం పాటించలేదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. పేదలకు ఇండ్ల స్థలాల పై ఈ నెల 20వ తేదీన చలో అసెంబ్లీ కి పిలుపునిచ్చామని తెలిపారు. సింగరేణిని కాపాడెందుకు వారం రోజుల పాటు నిరసనలు చేపడుతామని, అమెరికా చర్యల పై మోదీ మౌనం విడాలన్నారుమోదీ పాలనలో ఇండియా చుట్టూ ఉన్న దేశాలతో పంచాయితీ ఏర్పడింది. ఇరాన్ ? ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపేలా మోదీ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16వ తేదీన కేంద్రం వైఖరి పై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం తీరు సరిగ్గా లేదు. రైతుబంధు వేస్తారో లేరో చెప్పాలని డిమాండ్ చేశారు. పొత్తుతో ఉన్నాం కాబట్టే వంద పంచాయతీలు గెలిచాం.. లేదంటే మరో 60 గెలిచేవాళ్లమన్నారు. మమ్ములను కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు అవమానిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ పద్ధతి మారకపోతే ? పొత్తుకు దూర అవ్వడానికి సిద్ధంగా ఉన్నమని స్పష్టం చేశారు. ఒకటి రెండు జిల్లాలో మినహా సీపీఐకి కాంగ్రెస్ సహకరించడం లేదు. కాంగ్రెస్ తో సీపీఐ పొత్తు ఉండాలా కొనసాగాలా అనే నిర్ణయం వాళ్లకే వదిలేస్తున్నాం. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఒంటరిగా పోటీకి సిద్ధం అవుతున్నామని తెలిపారు. పార్టీ ఫిరాయింపులకు సీపీఐ వ్యతిరేకమన్నారు. స్పీకర్ నిర్ణయాన్ని మేము ప్రశ్నించలేం. మ్మెల్యే ఫిరాయింపుల చట్టాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్లో దోశ, పూరి, వడ బంద్

హైదరాబాద్,ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం కారణంగా గ్యాస్ కొరత ప్రభావం హైదరాబాద్ హోటళ్లపై పడింది. తాత్కాలికంగా మూసివేత దిశగా హోటళ్లు, హాస్టళ్లు, మెస్లు వున్నాయి. మరికొన్ని హోటళ్లు మెనూను కుదించి, ధరలు పెంచాయి. వండేందుకు ఎక్కువ నూనె తీసుకునే, ఎక్కువ సమయం తీసుకునే టీ, కాఫీ, చపాతీ, దోశ, పూరిలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు హైదరాబాద్ ఐటీ కారిడార్ హోటళ్ల అసోసియేషన్ ప్రకటించింది. ఎక్కువ సేపు వండే వంటలను తగ్గించి అన్నం, సాంబార్, పప్పు, రసంలనే హైదరాబాద్లోని పీజీ హాస్టళ్లు, మెస్లు వడ్డిస్తున్నాయి.రవాణా ఛార్జీలు పెరగడంతో దోశ, పూరి, వడలపై కనీసం రూ.15.. ఇడ్లీ, ఉప్మా లాంటి వాటిపై కనీసం రూ.10 వరకు పెంచారు.

# మావోళ్ల జోలికొస్తే మాత్రం ఎవరినీ వదల..

## అధికారులకు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాస్ వార్నింగ్

మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు ఎవరైనా కానీ మూసీ డెవలప్ మెంట్ పేరుతో బస్తీ వాసులను ఖాళీ చేయిస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హెచ్చరించారు. బస్తీ వాసులకు మద్దతుగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం చెప్పిందని ప్రజలను రోడ్డుమీద పడేసే ముందు ఒక విషయం చెప్తున్నా.. వీడియోలు మాత్రం జాగ్రత్తగా రికార్డు చేసుకోండి. నేను చెప్పిన విషయం అధికారులకు మాత్రం ఖచ్చితంగా పంపాలన్నారు.ఇక్కడ పనిచేస్తున్న పోలీస్ అధికారులే కానీ, మున్సిపల్ అధికారులే కానీ.. రెవెన్యూ అధికారులే కానీ.. చెవులు తెరుచుకుని జాగ్రత్తగా వినండి. ప్రభుత్వం చెప్పింది మాకు అని పోలీసులను వెంటబెట్టుకుని వచ్చి హనుమాన్ నగర్ బస్తీ కానీ మిగతా బస్తీలనే కానీ అందరినీ వెళ్లగొట్టి రోడ్డు మీద పడేసి అంతా సాఫ్ చేస్తమంటే ఒక్క విషయం మాత్రం యాది పెట్టుకోండి.



వచ్చే ప్రభుత్వం మాదే ఉంటది.. నేనింకా 30 సంవత్సరాలు రాజకీయాలు కూడా చేస్తా. ప్రతీ చిన్న అధికారి నుంచి కలెక్టర్ వరకు అందరినీ గుర్తు పెట్టుకుంటా. మీరు మావోళ్ల జోలికొస్తే మాత్రం ఎవరిని కూడా ఎక్కడ కూడా ప్రశాంతంగా పని చేయనీయ చెప్తున్నా.. అంటూ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.మీరు మావోళ్ల జోలికొచ్చి.. పేదోళ్ల జోలికొచ్చి వీళ్లను రోడ్డుమీద పడేస్తా.. మాకు సెక్రటేరియట్‌లో ఎవడో చెప్పిండు. నేనొచ్చి ఇక్కడ అరాచకం చేస్తా అంటే మాత్రం.. నేను మిమ్మల్ని వదలా.. మీ వెంట పడతా.. మీరు ఎన్ని రోజులు సర్వీస్‌లో ఉంటరో నేను అన్ని రోజులు వెంటబడి మీ సంగతి చూస్తానని హెచ్చరించారు. మాకేమున్నది మేం ట్రాన్స్‌ఫర్ అయిపోతం.. హనుమాన్ నగర్‌వాళ్లను రోడ్డుమీద పడేస్తా. మాకు వాళ్లెవరో చెప్పారు.. అని పోలీస్ అధికారులే కానీ.. మున్సిపల్ అధికారులే కానీ మీరు హైదరాబాద్‌లో పనిచేసినా, మహబూబ్‌నగర్‌లో పనిచేసినా, ఆదిలాబాద్‌లో పనిచేసినా మీ వెంట పడతా.. ఎవరూ కూడా అకారణంగా మావోళ్లను రోడ్డుమీద పడేస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదంటూ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు.

# విషమిచ్చి కుమార్తెను చంపిన తల్లి.. ప్రియుడిని ఇరికించేందుకు యత్నం

లక్నో: ఒక మహిళ తన కుమారుడితో కలిసి కుమార్తెకు విషం ఇచ్చి చంపింది. కుమార్తె ప్రియుడిని ఈ కేసులో ఇరికించేందుకు ప్రయత్నించింది. దర్యాప్తు చేసిన పోలీసులు అసలు నిందితులను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ఫతేపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గాజీపూర్ ప్రాంతానికి చెందిన 19 ఏళ్ల ఫర్జానాకు గత ఏడాది అక్టోబర్‌లో సోషల్ మీడియా ద్వారా సునీల్ యాదవ్‌తో పరిచయం ఏర్పడింది. పెళ్లి పేరుతో అతడు ఆమెను లోబర్చుకున్నాడు. ఈ నేపథ్యంలో ఫర్జానా గర్భం దాల్చింది. సునీల్ ఆమెకు అబార్షన్ చేయించాడు. పెళ్లి చేసుకునేందుకు నిరాకరించాడు.కాగా, అబార్షన్ వల్ల ఫర్జానా అనారోగ్యం చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఆమె తల్లి అయిన 48 ఏళ్ల అఫ్సానా కుమార్తెను ఇంటి నుంచి వెళ్లగొట్టింది. ఫర్జానా ఈ విషయాన్ని సునీల్‌కు చెప్పింది. దీంతో ఆమెను ఐదు రోజుల పాటు తన వద్ద ఉంచుకున్నాడు. అయితే తన కుమార్తె కనిపించడం లేదని ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి వెతికారు.మరోవైపు ఫిబ్రవరి 26న ఫతేపూర్ రైల్వే స్టేషన్‌లో ఫర్జానా అపస్మారక స్థితిలో కనిపించింది. జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు ఆ యువతిని జిల్లా ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. ఆమె గురించి అడగ్గా ప్రియుడు సునీల్ పరిచయం, అతడి ద్వారా గర్భం దాల్చడం, అబార్షన్ తర్వాత తనను రైల్వే స్టేషన్ వద్ద వదిలేసి వెళ్లినట్లు ఆమె ఆరోపించింది. సునీల్‌పై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.కాగా, ఫర్జానాకు చికిత్స తర్వాత ఆమె స్టేట్‌మెంట్ రికార్డ్ చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. అయితే కుటుంబం ఆమెను ఆసుపత్రి నుంచి ఇంటికి తరలించారు. మార్చి 1న అర్ధరాత్రి వేళ సునీల్ పొలానికి ఫర్జానాను ఆమె తల్లి, సోదరుడు తీసుకెళ్లారు. అక్కడ బలవంతంగా సల్ఫోస్ పౌడర్ తినిపించగా ఆమె మరణించింది. ప్రియుడు సునీల్ తన కుమార్తెను హత్య చేసినట్లు తల్లి అఫ్సానా పోలీసులకు ఫిర్యాదు చేసింది.మరోవైపు ఫర్జానా మృతదేహానికి పోలీసులు పోస్ట్‌మార్టం నిర్వహించారు. ఆమె హత్యపై దర్యాప్తు చేశారు. సీసీటీవీ ఫుటేజ్, ఫోన్ కాల్స్ వంటి ఆధారాలు పరిశీలించారు. అఫ్సానా, తన కుమారుడైన 26 ఏళ్ల అఫ్సర్‌తో కలిసి బలవంతంగా విషం తినిపించి కుమార్తెను చంపినట్లు దర్యాప్తులో తెలిసింది. దీంతో వారిద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు.అయితే పంట పంచుకునే ఒప్పందం ఆధారంగా సునీల్ పొలంలో అఫ్సానా పనిచేస్తున్నదని పోలీస్ అధికారి తెలిపారు. హిందువైన సునీల్‌తో కుమార్తె సంబంధం గురించి గ్రామంలోని వారికి తెలియడం, సామాజిక అవమానానికి భయపడిన ఆమె కుమార్తెను చంపిందని చెప్పారు. సునీల్‌పై ఫర్జానా చేసిన ఫిర్యాదుపైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారి వెల్లడించారు.




# స్పీకర్ నిర్ణయం శాసన వ్యవస్థ చరిత్రలో చీకటి రోజు : మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



హైదరాబాద్ : పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్ కడియం శ్రీహరి కి స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తి ని అపహాస్యం చేసినట్టే అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. స్పీకర్ నిర్ణయం శాసన వ్యవస్థ చరిత్రలో చీకటి రోజుగా మిగిలిపోతుందని విమర్శించారు.ప్రజలు ఒక పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపించిన ప్రజాప్రతినిధులు తర్వాత అధికారంలో ఉన్న పార్టీలో పనిచేయడం ప్రజల తీర్పును తుంగలో తొక్కినట్టేనని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్‌కు స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం అంటే ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచి, ప్రజల తీర్పును పూర్తిగా అవమానించినట్టేనని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.కడియం శ్రీహరి కూతురు కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా ఎన్నికల్లో పోటీ చేసిన విషయం అందరికీ తెలిసిందేనని గుర్తుచేశారు. కడియం శ్రీహరి స్వయంగా కాంగ్రెస్ కండువా వేసుకుని తన కూతురు తరపున ఎన్నికల ప్రచారం చేయడమే కాకుండా, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ బీఫామ్‌పై పోటీ చేసిన అభ్యర్థుల తరపున బహిరంగంగా ప్రచారం చేసిన విషయం ప్రజలు ప్రత్యక్షంగా చూశారని తెలిపారు.ఇలాంటి స్పష్టమైన పరిస్థితుల్లో కూడా వారికి స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం పార్టీ ఫిరాయింపు లను ప్రోత్సహించే చర్య మాత్రమే కాకుండా రాజ్యాంగ వ్యవస్థలను అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా ఉపయోగిస్తున్నారనే వాదనకు బలం చేకూరుస్తుందని విమర్శించారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే ఈ తీర్పు శాసన వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజుగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# కడియం శ్రీహరి బీఆర్ఎస్‌లో ఉంటే ఆరు గ్యారంటీలపై ప్రశ్నించాలి : మాజీ ఎమ్మెల్యే డా. రాజయ్య



స్టేషన్ ఘన్‌పూర్ : స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే డా. రాజయ్య ఫైర్ అయ్యారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్‌చిట్ ఇవ్వడంపై ఆయన స్పందించారు. నిజంగా కడియం శ్రీహరి బీఆర్ఎస్‌లో ఉంటే మళ్లీ రాజీనామ చేసి గెలువాలన్నారు. అప్పుడు తనని ఎవరు ఎలాంటి మాటలు అనరన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొనసాగితే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై ప్రశ్నించాలని సవాల్ విసిరారు.కాగా, పార్టీ మారిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్‌చిట్ ఇచ్చారు. వారిద్దరూ పార్టీ మారినట్లుగా ఎటువంటి ఆధారాలు లేవని పేర్కొన్నారు. ఈ మేరకు వారి అనర్హత వేటుపై దాఖలైన పిటిషన్లను డిస్మిస్ చేశారు. వారిద్దరూ పార్టీ మారలేదని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే కొనసాగుతారని స్పష్టం చేశారు. ఈ మేరకు పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తుది తీర్పు ప్రకటించారు. దీంతో ఇప్పటివరకు పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మందికి క్లీన్‌చీట్ వచ్చింది.

# జడ్పీహెచ్ఎస్ మునుగోడుకు పూర్వ విద్యార్థులు బీరువా అందజేత

మునుగోడు, మార్చి11 : మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001- 02 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు పాఠశాలపై ఉన్న మమకారంతో బుధవారం బీరువా అందజేశారు. అలాగే 2025 ? 26 సంవత్సరంలో 10వ తరగతిలో పాఠశాలలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.12 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.7 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5 వేల నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేయడంతో పాటు 4 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ కార్యక్రమానికి ఎంఈఓ తల్లమల్ల మల్లేశం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాము విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బాల ప్రసాద్ గౌడ్, ఉపాధ్యాయులు కె.సత్తిరెడ్డి, రత్నయ్య, అన్నపురెడ్డి, వెంకటేశ్వర్లు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# చేప లేకుండానే ‘చేపల పులుసు’.. ఇలా ఈజీగా చేసుకోండి..!



చేపల పులుసు అంటేనే చాలామందికి నోరూరుతుంది. ఇక చేపల పులుసు తింటే ఆ అనుభూతి మరువలేనిది. చేపల పులుసును ప్రాంతాన్ని బట్టి టేస్టూ మారుతుంటుంది. అలాగే చేపను బట్టి కూడా టేస్టు మారుతుంది. పులస చేప లాంటి అరుదైన చేపలు అయితే ఆ పులుసు టేస్ట్ నెక్ట్స్ లెవెల్ ఉ ంటుంది. అయితే చేప లేకుండానే చేపల పులుసు తయారు చేయడం మీకు తెలుసా..? చేప లేకుండానే ఈ టేస్టీ చేపల పులుసు ఎలా తయారు చేయాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? చేప లేకుండానే ‘వెజ్ చేపల పులుసు’ తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. అరటికాయలు రెండు లేదా మూడు, చింతపండు నిమ్మకాయ సైజు, ఉల్లిపాయలు నాలుగు లేదా ఐదు మీడియం సైజు, టమాటాలు రెండు లేదా మూడు ప్యూరీ కోసం, ధనియాలు ఒక టేబుల్ స్పూన్, జీలకర్ర అర టీ స్పూన్, మెంతులు అర టీ స్పూన్, అలాగే అల్లం వెల్లుల్లి పేస్టు, పచ్చిమిర్చి తగినన్ని, కరివేపాకు కొన్ని, కొత్తిమీర తురుము కొద్దిగా, నూనె తగినంత, కారం రుచికి సరిపడా, పసుపు చిటికెడు, ఉప్పు తగినంత తీసుకోవాలి. ‘వెజ్ చేపల పులుసు’ తయారీ విధానం చూస్తే.. ముందుగా అరటికాయలను తొక్క తీసేసి చేప ముక్కల మాదిరి కట్ చేసుకుని మధ్యలో రంధ్రం చేసుకోవాలి. ఇప్పుడు ఓ ప్లేట్ తీసుకుని అందులో కారం, ఉప్పు, పసుపు, నిమ్మరసం, నూనె తగినంత వేసి మసాలా ముద్దగా చేసుకోవాలి. ఈ మసాలాను అరటికాయ ముక్కలను పట్టించాలి. అలా వాటిని దాదాపు 20 నిమిషాల పాటు పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత పెనంపై వాటిని లైట్ గా రోస్ట్ చేయాలి. ఇప్పుడు ధనియాలు, జీలకర్ర, మెంతుల మిశ్రమాన్ని వేయించుకుని పొడి చేసుకోవాలి. అందులోనే అల్లం వెల్లుల్లి పేస్టు, ఉల్లిపాయ ముక్కలు వేసి గ్రైండింగ్ చేసుకోవాలి. అలా ముద్దను సిద్ధం చేసుకోవాలి. ఇప్పుడు కడాయిలో ఆవాలు, కరివేపాకు వేసి వేయించాలి. ఉల్లిపాయ ముద్దను పచ్చి వాసన పోయేంత వరకూ వేయించుకోవాలి. అందులోనే టమాటో ప్యూరీని కలుపుకోవాలి. నూనె పైకి తేలే సమయంలో ఆ మిశ్రమంలో కారం, పసుపు, ఉప్పు, గరం మసాలా వేసి మగ్గించుకోవాలి. ఆ మిశ్రమంలోనే చింతపండు రసం, నీళ్లు పోసి మరిగించుకోవాలి. కొద్దిసేపటికి అందులోనే అరటికాయ ముక్కలు, పచ్చిమిర్చి వేసి మరోసారి మగ్గించుకోవాలి. చివరగా కొత్తిమీర తురుము చల్లుకుని దింపుకుంటే సరి.. సూపర్ టేస్టీ వెజ్ ఫిష్ పులుసు రెడీ అయినట్టే..



# బీరకాయ పొట్టు ఎగ్ కూర.. ఒక్కసారి తింటే మీ ఫేవరేట్ కూరైపోతుంది!



సహజంగా మనం బీరకాయని కూరగా వండుకొని తింటాం. అయితే బీరకాయల కూర వండుకునేటప్పుడు దానిపైన పొట్టును సాధారణంగా పడేస్తాం. అయితే బీరకాయ పొట్టు తో కూడా చాలా రుచికరమైన వంటలు తయారు చేయొచ్చు. అలాంటి వాటిల్లో బీరకాయ పొట్టు ఎగ్ కూర ఒకటి. మంచి పోషకాహారం బీరకాయ పొట్టు, ఎగ్ కూర ఇది గ్రామీణ ప్రాంతాలలో చాలా బాగా తయారుచేసే, అందరూ ఇష్టంగా తినే వంటకం. తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో తయారయ్యే ఈ కూర పోషకాలలోనూ, రుచిలోనూ అద్భుతంగా ఉంటుంది. వేడివేడి అన్నంతో దీనిని తింటే ఇది మరింత రుచిగా ఉంటుంది. బీరకాయ పొట్టు ఎగ్ కూర ఎలా తయారు చెయ్యాలో తెలుసుకుందాం. మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు సైన్స్ టెక్నాలజీ అప్‌డేట్స్ జాతీయ వార్తల సేవలు క్రీడలు క్రీడ బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ బీరకాయ పొట్టు ఎగ్ కూర తయారీకి కావలసిన పదార్థాలు బీరకాయ పొట్టు ? 1 కప్పు (చిన్నగా తరిగినది) గుడ్లు ? 3 లేదా 4 ఉల్లిపాయ ? 1 (సన్నగా తరిగినది) పచ్చిమిర్చి ? 2 అల్లం వెల్లుల్లి పేస్ట్ ? 1 టీ స్పూన్ కారం ? ఒకటిన్నర టీ స్పూన్ ఉప్పు- రుచికి తగినంత పసుపు ?‸ టీ స్పూన్ నూనె- రెండు టేబుల్ స్పూన్లు ధనియాల పొడి- ఒక స్పూన్ కరివేపాకు ? కొద్దిగా కొత్తిమీర ? అలంకరణకు పోపు గింజలు- ఒక స్పూన్ తయారీ విధానం ముందుగా స్టవ్ వెలిగించి పాన్ పెట్టి నూనె వేసి నూనె వేడి అయిన తర్వాత అందులో ఒక స్పూన్ పోపు గింజలు వేసి కరివేపాకు , ఉల్లిపాయలు, పచ్చిమిరపకాయ ముక్కలు వేసి వేయించాలి. ఆ తర్వాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ కొద్దిగా వేసి పచ్చివాసన పోయేదాకా వేపుకోవాలి. బీరకాయ పొట్టును బాగా వినికి దానిని వేగిన ఉల్లిపాయలలో వేసుకోవాలి. ంటలవతీబితిబవవవనిబి ఇలా బీరకాయ పొట్టు, ఎగ్ వండాలి ఆ తర్వాత పసుపు, ఉప్పు వేసి బాగా కలిపి, అవసరం అనుకుంటే కొద్దిగా నీరు చల్లి మూత పెట్టి ఐదు నిమిషాల పాటు మగ్గనివ్వాలి. ఆ తర్వాత గుడ్లను నేరుగా కూరలో పగలగొట్టి వేసి కొద్దిసేపు ఉడికించాలి. గుడ్లు మొత్తం బాగా ఉడికి ఫ్రై అయిన తర్వాత, దాంట్లో ఒకటిన్నర స్పూను కారం వేసి మళ్లీ కొద్దిసేపు కలుపుకుంటూ ఫ్రై కానివ్వాలి.మీ ఫేవరేట్ కూరగా బీరకాయపొట్టు, ఎగ్ కూర తర్వాత అందులో కొద్దిగా ధనియాల పొడి, కొత్తిమీర వేసి రెండు నిమిషాలు ఆగి స్టవ్ ఆఫ్ చేయాలి. అంతే రుచికరమైన బీరకాయ పొట్టు, ఎగ్ కర్రీ రెడీ అయింది. ఈ కూర వేడివేడి అన్నం, రోటీ లలో, జొన్న రొట్టెల లో చాలా బాగుంటుంది. ఈ విధంగా వండి ఒకసారి ట్రై చేస్తే ఈ కూర మీ ఫేవరెట్ కూరగా మారిపోతుంది.

# హోటల్ స్టైల్లో “చికెన్ గారెలు” ఎలా చేయాలంటే..?



చికెన్.. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. ఇందులో ఎన్నో రకాలు ఉన్నా కానీ.. కొత్తగా మళ్లీ పూటకో రకం పుట్టుకొస్తూనే ఉంటాయి. చికెన్‌తో చేసే వంటకాల్లో చాలా మందికి ఇష్టమైన ఒక ప్రత్యేకమైన స్నాక్ అంటే “చికెన్ గారెలు” అనే చెప్పాలి. బయటకు కరకరలాడుతూ, లోపల మృదువుగా ఉండే ఈ వంటకం సాయంత్రం టీ టైమ్‌కు లేదా ప్రత్యేక సందర్భాల్లో స్నాక్‌గా చాలా బాగా సరిపోతుంది. సాధారణంగా మినపప్పుతో చేసే గారెలకు భిన్నంగా, చికెన్ కీమా లేదా మెత్తగా గ్రైండ్ చేసిన చికెన్‌తో తయారు చేసే ఈ వంటకం మసాలా రుచితో ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. ఇది ఇంట్లో సులభంగా తయారు చేసుకునే ఒక రుచికరమైన నాన్‌వెజ్ స్నాక్. పిల్లలు నుంచి పెద్దల వరకు అందరికీ నచ్చే ఈ వంటకాన్ని పార్టీల్లో, పండుగల సందర్భాల్లో లేదా అతిథులు వచ్చినప్పుడు కూడా ప్రత్యేకంగా తయారు చేస్తారు. ఈ స్పెషల్ చికెన్ గారెలను ఎలా తయారు చేయాలో మీకోసం ప్రత్యేకంగా.. కావలసిన పదార్థాలు.. చికెన్ – 250 గ్రాములు (బోన్‌లెస్ లేదా కీమా) శనగపప్పు – అర కప్పు (ఒక గంట ముందుగా నానబెట్టినది) ’ పచ్చిమిర్చి – 3 నుంచి 4 (కారం తగినట్టు) అల్లం వెల్లుల్లి పేస్ట్ – 1 టీస్పూన్ ఉ ల్లిపాయ – 1 (చిన్న ముక్కలుగా తరిగినది)గంగవల్లి కూర మామిడికాయ పప్పు.. సమ్మర్ సూపర్ ఫుడ్.. ఇలా చేస్తే అసలే వదిలిపెట్టరు!” కరివేపాకు – కొద్దిగా కొత్తిమీర – తగినంత గరం మసాలా – అర టీస్పూన్ మిరపకారం – తగినంత పసుపు – కొద్దిగా ఉప్పు – రుచికి తగినంత బియ్యం పిండి – 1 టేబుల్ స్పూన్ (ఐచ్ఛికం) నూనె – డీప్ ఫ్రైకి సరిపడా తయారీ విధానం.. ముందుగా చికెన్‌ను బాగా శుభ్రంగా కడిగి అందులోని నీరు పూర్తిగా తొలగే వరకు కొంతసేపు ఆరనివ్వాలి. బోన్‌లెస్ చికెన్ అయితే చిన్న ముక్కలుగా కట్ చేసి పెట్టుకోవాలి. ఖనీలివతీవట ఃఎ తర్వాత మిక్సీ జార్‌లో నానబెట్టిన శనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పూర్తిగా మెత్తగా కాకుండా కొంచెం గరుకుగా గ్రైండ్ చేయాలి. ఇప్పుడు అదే మిక్సీ జార్‌లో చికెన్ ముక్కలు వేసి కీమా మాదిరిగా మెత్తగా గ్రైండ్ చేయాలి. గ్రైండ్ చేసిన చికెన్ మరియు శనగపప్పు మిశ్రమాన్ని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో తరిగిన ఉల్లిపాయలు, కరివేపాకు, కొత్తిమీర, ఉప్పు, పసుపు, మిరపకారం, గరం మసాలా వేసి బాగా కలపాలి. ( అవసరమైతే కొద్దిగా బియ్యం పిండి వేసుకుంటే గారెలు మరింత క్రిస్పీగా వస్తాయి) ఇప్పుడు చేతికి కొద్దిగా నూనె రాసుకుని ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని గారెల్లా ఒత్తుకోవాలి. ఒక బాండీలో సరిపడా నూనె వేసి వేడి చేయాలి. నూనె బాగా వేడయ్యాక మంటను మీడియం ఫ్లేమ్‌లో ఉంచి తయారు చేసిన గారెలను నూనెలో వేయాలి. రెండు వైపులా గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చే వరకు వేయించాలి. వేగిన గారెలను టిష్యూ పేపర్ మీద తీసి అదనపు నూనె తొలగించాలి. సర్వింగ్ సూచనలు.. వేడి వేడి చికెన్ గారెలను కొబ్బరి చట్నీ, అల్లం పచ్చడి, టమోటా సాస్ లేదా పుదీనా చట్నీతో తింటే ఎంతో రుచిగా ఉంటాయి. టీ లేదా కాఫీతో పాటు సర్వ్ చేస్తే ఈ స్నాక్ మరింత ఆస్వాదించవచ్చు. చిట్కాలు.. చికెన్ గారెలు మరింత కరకరలాడాలంటే మిశ్రమంలో కొద్దిగా బియ్యం పిండి లేదా కార్న్ ఫ్లోర్ కలపవచ్చు. మసాలా రుచి పెరగాలంటే కొద్దిగా మిరియాల పొడి కూడా వేసుకోవచ్చు. ఫ్రై చేసే సమయంలో మంటను మీడియం స్థాయిలో ఉంచితే గారెలు లోపల వరకు బాగా వేగుతాయి. మిశ్రమం చాలా పలుచగా ఉంటే కొద్దిగా శనగపప్పు పొడి కలిపినా బాగుంటుంది. ఇలా ఇంట్లో సులభంగా తయారు చేసుకునే ఈ చికెన్ గారెలు ఒకసారి ట్రై చేస్తే మళ్లీ మళ్లీ చేయాలనిపించేంత రుచిగా ఉంటాయి.

# ఓ ఫొటో మీ జీవితాన్నే మార్చేస్తుంది..

## అధ్యయనంలో వెలుగులోకి ఆసక్తికర విషయాలు..



అక్రోమెగలీ గురించి చాలా మందికి తెలియకపోవచ్చు. ఇదొక సీరియస్ హార్మోన్ డిజార్డర్. శరీరంలో సాధారణం కంటే ఎక్కువగా గ్రోత్ హార్మోన్ రిలీజ్ అయినపుడు ఈ డిజార్డర్ వస్తుంది. సాధారణంగా ఈ డిజార్డర్ మధ్య వయస్సు వారికి వస్తూ ఉంటుంది. అక్రోమెగలీ కారణంగా చేతులు, కాళ్లు పెద్దవైపోతాయి. సరైన సమయంలో చికిత్స అందకపోతే చాలా అనారోగ్య సమస్యలు వస్తాయి. అంతేకాదు.. జీవిత కాలం 10 సంవత్సరాలు తగ్గిపోతుంది. ఎంతో ప్రమాదకరమైన, అరుదైన ఈ వ్యాధి లక్షణాలను గుర్తించటం చాలా కష్టం.ఎందుకంటే.. లక్షణాలు చాలా స్లోగా అభివృద్ధి చెందుతాయి. టెస్టుల్లో ఈ డిజార్డర్ బయటపడాలంటే ఏళ్ల సమయం పడుతుంది. జపాన్‌కు చెందిన కోబే యూనివర్సిటీ ఈ డిజార్డర్‌పై పరిశోధనలు చేసింది. ఒక ఫొటో ద్వారా డిజార్డర్‌ను కనుగొనేలా ఏఐ మోడల్‌ను ట్రైన్ చేసింది. ఇందుకోసం కోబే యూనివర్సిటీ శాస్త్రవేత్తల బృందం 725 మందిపై పరిశోధనలు చేసింది. వీరిలో సగ భాగానికి పైగా అక్రోమెగలీ ఉంది. వీరి చేతులకు సంబంధించిన 11 వేల ఫొటోలను తీసి ఏఐ మోడల్‌ను ట్రైన్ చేశారు. ట్రైనింగ్ తర్వాత ఆ ఏఐ మోడల్ విజయవంతంగా ఫొటోల ద్వారా అక్రోమెగలీని గుర్తించటం మొదలెట్టింది. 88 శాతం కేసుల్లో ఏఐ మోడల్ విజయవంతంగా అక్రోమెగలీని గుర్తించింది. ఎంతో అనుభవం ఉన్న ఎండోక్రినాలజిస్టుల కంటే అద్భుతంగా ఏఐ మోడల్ పని చేసింది. ఫొటోల ద్వారా ఏఐ మోడల్ కచ్చితత్వంతో అక్రోమెగలీని గుర్తించటంపై శాస్త్రవేత్తల బృంద నాయకుడు యుక ఓహ్‌మాచీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే, ఏఐ మోడల్ డాక్టర్లను ఏమాత్రం రీప్లేస్ చేయలేదని కూడా ఆయన స్పష్టం చేశారు. కాగా, ప్రతీ లక్ష మందిలో 8 నుంచి 24 మంది అక్రోమెగలీ బారిన పడుతున్నారు. చేతులు, కాళ్ల వాపు.. తలనొప్పి.. ముఖంలో మార్పులతో ఇబ్బందిపడుతున్నారు.

# వేసవిలో బీర్లు ఎక్కువగా తాగుతున్నారా, ఏం జరుగుతుందో తెలుసా..!!

వేసవి మొదలైంది. వేసవి కాలంలో చాలా మంది బీరుని ఎక్కువగా తాగుతారు. ఆల్కహాల్ డ్రింక్స్ లో బీర్ ముందు వరుసలో ఉంది. దేశంలో అనేక రకాల బీర్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఆల్కహాలిక్ డ్రింక్‌లో 4% నుండి 6% ఆల్కహాల్ ఉంటుంది. యువత ముఖ్యంగా బీర్లు అంటే ఎక్కువగా ఇష్టపడుతున్నారు. మితంగా బీర్ తాగితే కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. బీర్లు అతిగా తాగితే అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. మోతాదుకు మించి బీర్లు సేవిస్తే శరీరంలోని అనేక అవయవాల పైన ప్రభావం చూపుతాయి. దీంతో.. వైద్యులు పరిమితి మేరకే తీసుకోవాలని సూచిస్తున్నారు. బీర్లు అతిగా తాగితే దాని ప్రభావం మూత్రపిండాలపై పడుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మద్యం అతిగా సేవిస్తే వివిధ రకాల క్యాన్సర్ల బారిన పడే ప్రమాదమూ ఉందని వైద్యులు హెచ్చరికలు చేస్తున్నారు. ముఖ్యంగా కాలేయ క్యాన్సర్, గొంతు క్యాన్సర్ వంటివి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. బీర్లు ఎక్కువగా తాగడం వల్ల కాలేయానికి ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. అతిగా తాగే వారి కాలేయం కొవ్వుగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. అలాగే లివర్ సిర్రోసిస్, ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అప్రమత్తం చేస్తున్నారు. మద్యానికి బానిసైన వారికి నిద్రలేమి సమస్యలు తలెత్తుతాయి. తొలుత మత్తులో నిద్రపోయినా తర్వాత వారికి నిద్రాభంగం జరుగుతుంది. దీని వల్ల సరైన నిద్ర ఉండదు. మరుసటి రోజు అలసట, మానసిక ఒత్తిడికి గురవుతారని చెబుతున్నారు.మరిన్ని కనుగొనండి ఆటోమొబైల్స్ సేవలు లైఫ్ స్టైల్ సేవలు సైన్స్ ఛ టెక్నాలజీ సేవలు విద్యా ఉద్యోగ సమాచారం



పరిమితి.. ఆరోగ్య పరిస్థితులకు అనుగణంగా ఇక, బీరులో క్యాలరీలు అధికంగా ఉండటం వల్ల త్వరగా బరువు పెరుగుతారని, తద్వారా ఊబకాయం సమస్య బారిన పడే అవకాశం ఉంది. అలాగే శరీరంలో కొలెస్ట్రాల్ శాతం పెరిగి..దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు పెరిగే అవకాశం ఉ ందని తెలుపుతున్నారు. మద్యం అతిగా సేవిస్తే అది మెదడు కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల మానసిక సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. మెదడు కణాలు దెబ్బతినడంతో జ్ఞాపకశక్తి తగ్గే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. తద్వారా నిర్ణయాలు తీసుకునే (డెషిషన్ మేకింగ్) సామర్థ్యం తగ్గుతుందని చెబుతున్నారు. బీర్లు ఎక్కువగా సేవిస్తే జీర్ణ వ్యవస్థ దెబ్బతిని అనేక రకాల సమస్యల బారిన పడతారు. ముఖ్యంగా అజీర్తి, వికారం, వాంతులు వంటి సమస్యలు ఎదురవుతాయి. అయితే బీరు మితంగా తాగితే కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

# గ్లోబల్ వార్మింగ్ ఎఫెక్ట్.. మగపిల్లల జనన రేటు తగ్గుతుందా?

గ్లోబల్ వార్మింగ్ ప్రభావం కేవలం పర్యావరణానికే పరిమితం కాదు. అది మానవ జననాలపై కూడా ప్రభావం చూపవచ్చని తాజా పరిశోధనలు చెబుతున్నాయి. గర్భధారణ సమయంలో తల్లులు ఎదుర్కొనే అధిక ఉష్ణోగ్రతలు పుట్టే శిశువు అబ్బాయా లేక అమ్మాయా అన్న విషయంపై పరోక్షంగా ప్రభావం చూపవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇటీవల ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం చేసిన అధ్యయనం ప్రకారం, గ్లోబల్ వార్మింగ్ కారణంగా ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో జననాల లింగ నిష్పత్తి మారే అవకాశం ఉంది. ముఖ్యంగా భారతదేశం, ఆఫ్రికా దేశాల్లో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుందని పరిశోధనలో వెల్లడైంది. ఈ అధ్యయనాన్ని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగం, లెవర్‌హుల్మ్ సెంటర్ ఫర్ పాపులేషన్ సైన్సెస్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ పరిశోధనలో 33 ఆఫ్రికన్ దేశాలు, భారతదేశంలో దాదాపు 50 లక్షల జననాలను విశ్లేషించారు. పరిశోధన ప్రకారం, ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల సెల్సియస్‌కి మించినప్పుడు మగ శిశువుల జనన రేటు తగ్గే అవకాశం ఉంది. వేడి ఎక్కువగా ఉన్నప్పుడు ఆడ శిశువుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని కూడా పరిశోధన చెబుతోంది. మగ శిశువులు వేడి పరిస్థితులకు ఎక్కువగా ప్రభావితమవుతారని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఉప సహారా ఆఫ్రికా ప్రాంతాల్లో గర్భధారణ మొదటి మూడు నెలల్లో అధిక ఉష్ణోగ్రతలకు గురయ్యే మహిళలు మగబిడ్డకు జన్మనిచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని అధ్యయనం తెలిపింది. దీనికి ప్రధాన కారణం ‘తల్లి వేడి ఒత్తిడి’. మగ శిశువులు సాధారణంగా వేడి, ఇతర ఒత్తిళ్లకు ఆడ శిశువుల కంటే ఎక్కువగా ప్రభావితమవుతారని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళల్లో, తక్కువ విద్య కలిగిన తల్లుల్లో ఈ ప్రభావం ఎక్కువగా కనిపించినట్లు అధ్యయనం వెల్లడించింది. భారతదేశంలో పరిస్థితి ఎలా ఉంది? భారతదేశంలో పరిస్థితి కొంత భిన్నంగా ఉందని పరిశోధకులు పేర్కొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## మూడేళ్లలో మూడు ఐసీసీ ట్రోఫీలు.. ఆస్ట్రేలియా 'ఆల్‌టైమ్ రికార్డు'కు చేరువైన భారత్..!



ఒకప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో వెస్టిండీస్ ఆస్ట్రేలియ ఆధిపత్యం నడిచింది. గత కొంత కాలంగా ఈ రెండు జట్లను దెబ్బకొడుతున్న భారత జట్టు వరస టైటిళ్లతో శిఖరాల వైపు దూసుకెళ్తోంది. తాజాగా స్వదేశంలో టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచిన టీమిండియా.. రికార్డు స్థాయిలో మూడో పొట్టి కప్‌ను పట్టేసింది. మొత్తంగా చూస్తే.. ఐసీసీ వైట్ బాల్ టోర్నమెంట్లలో భారత్ ఖాతాలో ఎనిమిదో టైటిల్ చేరింది. అత్యధిక ట్రోఫీలు గెలుపొందిన జట్ల జాబితాలో ఆస్ట్రేలియా వెనకాలే ఉన్న భారత్.. మరో రెండేళ్లలో ఈ రికార్డును బ్రేక్ చేసిన ఆశ్చర్యమేమీ లేదు.క్రికెట్ తొలినాళ్లలో వెస్టిండీస్.. ఆస్ట్రేలియా వరుసగా వరల్డ్‌కప్‌లు తన్నుకుపోవడం చూశాం. క్లైవ్ లాయిడ్ సారథ్యంలో వరుసగా రెండు వన్డే ప్రపంచకప్‌లు గెలుపొందిన విండీస్ ఆట కొన్నాళ్లకు లయం తప్పింది. డారెన్ సమీ కెప్టెన్సీలో రెండుసార్లు పొట్టి ప్రపంచకప్(2012, 2016)ను ముద్దాడిన కరీబియన్ జట్టు ఆ తర్వాత కనుమరుగైంది. మరోవైపు దిగ్గజ ఆటగాళ్లతో కళకళలాడిన ఆస్ట్రేలియా ఆల్‌రౌండ్ షోతో.. ప్రత్యర్థి జట్లను బెంబేలెత్తిస్తూ రికార్డు స్థాయిలో ఆరుసార్లు వన్డే ఛాంపియన్‌గా నిలిచింది.స్టీవ్ వా, రికీ పాంటింగ్ ప్యాట్ కమిన్స్ సారథ్యంలో ఆసీస్ తిరుగులేని శక్తిగా అవతరించింది. మూడేళ్ల క్రితం భారత గడ్డపై వన్డే వరల్డ్ కప్ ఆ జట్టు ఖాతాలో చేరిన ఆఖరి వైట్‌బాల్ ఐసీసీ ట్రోఫీ. మరి.. ఇప్పుడు ప్రపంచ క్రికెట్‌లో ప్రమాదకరమైన జట్టు హోదా టీమిండియాకే చెందుతుంది. ఎందుకంటే.. గత మూడేళ్ల కాలంలోనే మన జట్టు.. మూడు ఐసీసీ ట్రోఫీలు, ఆసియా కప్‌ను ఒడిసిపట్టింది.కపిల్ డెవిల్స్ 1983లో తొలి వరల్డ్‌కప్‌ను దేశానికి అందించగా.. ఎంఎస్ ధోనీఆ సంఖ్యను నాలుగుకు పెంచాడు. అతడి హయాంలో 2007లో టీ20 వరల్డ్‌కప్, 2011లో వన్డే ప్రపంచకప్, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ ని ఎగరేసుకుపోయింది భారత్. అనంతరం రోహిత్ శర్మ ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ 2024లో టీమిండియాను టీ20 వరల్డ్ కప్‌లో.. ఛాంపియన్స్ ట్రోఫీలో ఛాంపియన్‌గా నిలిపాడు.హిట్‌మ్యాన్, విరాట్ కోహ్లీ వీడ్కోలు పలికినా.. పొట్టి ఫార్మాట్ కళ తప్పకుండా చూసిన కోచ్ గౌతం గంభీర్ మరో కప్ విజయంలో కీలకమయ్యాడు. రెండేళ్లుగా పొట్టి క్రికెట్‌లో వరుసగా ద్వైపాక్షిక సిరీస్‌లు గెలుస్తూ వస్తున్న టీమిండియా.. స్వదేశంలోనూ చెలరేగి ఆడి.. పొట్టికప్‌ను పట్టేసిన మొట్టమొదటి ఆతిథ్య దేశంగా చరిత్రకెక్కింది.ఇది అంతం కాదు.. ఐసీసీ ఈవెంట్ల దండయాత్రకు కొనసాగింపు అంటున్న కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కోచ్ గౌతీలు.. వచ్చే వన్డే వరల్డ్‌కప్, ఒలింపిక్‌లో స్వర్ణ పతకం, 2028 పొట్టి కప్ లక్ష్యంగా పెట్టుకున్నారు. టీ20ల గతిని మార్చిన ఐపీఎల్ (ఎఖఒ) ఆగమనంతో భయమంటే ఏంటో తెలియని ఆటతో కుర్రాళ్లు రెచ్చిపోతున్నారు. అత్యంత సంపన్నమైన బీసీసీఐ అండదండలు.. ప్రేక్షకుల నీరాజనాల మధ్య అంతర్జాతీయ క్రికెట్‌ను ఏలుతున్న టీమిండియా.. వచ్చే రెండేళ్లలో అత్యధిక ఐసీసీ టైటిళ్ల విజేతగా ఆల్‌టైమ్ రికార్డు నెలకొల్పడం ఖాయం.ఇప్పటివరకూ వైట్‌బాల్ క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఆరు వన్డే ప్రపంచకప్‌లు ఒక టీ20 వరల్డ్‌కప్, రెండు ఛాంపియన్స్ ట్రోఫీలు సాధించింది. భారత్ విషయానికొస్తే.. రెండు వన్డే వరల్డ్‌కప్(1983, 2011)లు, మూడేసీ పర్యాయాలు టీ20 ఛాంపియన్(2007, 2024, 2026), చాంపియన్స్ ట్రోఫీ(2002లో శ్రీలంకతో కలిసి సంయుక్త విజేతగా, 2013, 2025) విజేతగా నిలిచింది.ఐదు ఐసీసీ టైటిళ్ల (రెండు వన్డే ప్రపంచకప్‌లు, రెండు టీ20 ట్రోఫీలు, ఒకసారి ఛాంపియన్స్ ట్రోఫీ విజేత)తో వెస్టిండీస్ మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇంగ్లండ్, పాకిస్థాన్, శ్రీలంక మూడేసీ ఐసీసీ టైటిళ్లు మాత్రమే గెలుపొందాయి.

## ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్: అగ్రస్థానంలోనే అభిషేక్ శర్మ.. సత్తా చాటిన ఇషాన్ కిషన్

టీ20 ప్రపంచ కప్ 2026ను టీమిండియా ఘనంగా ముగించింది. వరుసగా రెండోసారి కప్‌ను ముద్దాడిన జట్టుగా చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్ జాబితాను ప్రకటించింది. ఇందులో భారత బ్యాటర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ సత్తా చాటారు. అభిషేక్ శర్మ తన స్థానాన్ని పదిలపర్చుకుని అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. కాగా టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శనలు చేసిన ఇషాన్ కిషన్ రెండోస్థానానికి దూసుకొచ్చాడు.టీ20 ప్రపంచ కప్‌లో అభిషేక్ శర్మ ఆరంభంలో ఫామ్ లేమితో తీవ్ర ఇబ్బందులు పడ్డాడు. అతడి ప్రదర్శనతో టీ20 ర్యాంకింగ్స్‌లో అతడి స్థానాన్ని కోల్పోవచ్చనే చర్చ కూడా జరిగింది. ఎట్టకేలకు



ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి అదరగొట్టాడు. దీంతో అతడి స్థానంలో పదిలం అయింది. 875 పాయింట్లతో అభిషేక్ శర్మ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు గత రెండేళ్లు జట్టులోనే లేని ఇషాన్ కిషన్.. దేశవాళీలో సత్తా చాటి తుది జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. అద్భుత ప్రదర్శనలతో ఔరా అనిపించాడు. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 871 పాయింట్లతో రెండోస్థానంలోకి దూసుకొచ్చాడు. 742 పాయింట్లతో తిలక్ వర్మ ఏడో స్థానంలో ఉండగా.. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(722) తొమ్మిదో స్థానంలో కొనసాగుతున్నాడు.ప్పటి వరకు అగ్రస్థానంలో ఉన్న టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తన స్థానాన్ని కోల్పోయాడు. పొట్టి ప్రపంచ కప్ టోర్నీలో వికెట్లు తీసినప్పటికీ ధారాళంగా పరుగులు సమర్పించుకున్న సంగతి తెలిసిందే. దీంతో అఫ్గానిస్తాన్ బౌలర్ రషీద్ ఖాన్ 753 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. కాగా వరుణ్ చక్రవర్తి 740 పాయింట్లతో రెండోస్థానానికి పడిపోయాడు. స్టార్ పేసర్ బుమ్రా 702 పాయింట్లతో ఆరో స్థానానికి ఎగబాకాడు. ఐసీసీ ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్ జాబితాలో తొలి స్థానంలో సికందర్ రజా(328), రెండో స్థానంలో హార్దిక్ పాండ్య(299), మూడో స్థానంలో సయామ్ అయూబ్(275) ఉన్నారు. న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్(201) తొమ్మిదో స్థానానికి ఎగబాకాడు.

## వెస్టిండీస్‌పై వివక్ష.. క్లారిటీ ఇచ్చిన ఐసీసీ

ఇటీవల టీ20 ప్రపంచకప్ ముగిసిన సంగతి తెలిసిందే. శ్రీలంకతో కలిసి ఈ ఈవెంట్‌కు ఆతిథ్యం ఇచ్చిన భారత్.. ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించి విశ్వవిజేతగా అవతరించింది. ఇదిలా ఉంటే.. సూపర్?8 దశలోనే నిష్క్రమించిన వెస్టిండీస్ మ్యాచ్‌లు అయిపోయి పది రోజులు దాటిపోయింది. సెమీస్‌లో వెనుదిరిగిన దక్షిణాఫ్రికా ఆట ముగిసి వారం రోజులకు పైనే అయింది. ఇరాన్ లో యుద్ధం కారణంగా ఇన్ని రోజులైనా ఈ రెండు జట్లు భారత్‌లోనే గడపాల్సి వచ్చింది. చార్టర్ విమానాల్ని ఏర్పాటు చేయాలనుకున్న ఐసీసీ ప్రయత్నాలు కూడా విఫలమవడంతో గల్ఫ్ మీదుగా వెళ్లాల్సిన విండీస్, సఫారీ జట్లు ఇక్కడే చిక్కుకుపోయాయి.చివరకు మంగళవారం రెగ్యులర్ కమర్షియల్ ఫ్లైట్‌లలో పంపించడంతో క్రికెటర్లు ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉంటే.. భారత్ చేతిలో ఓడిన ఇంగ్లండ్ సెమీస్‌లోనే వెనుదిరగగా.. మరుసటి రోజే స్వదేశానికి చేరుకుంది. ఈ నేపథ్యంలో తాము భారత్‌లోనే చిక్కుకుపోవడం పట్ల వెస్టిండీస్ హెడ్‌కోచ్ డారెన్ సామీ, ప్లేయర్ ఆకీల్ హ్సేన్ తదితరులు ఐసీసీ తీరును విమర్శించారు. ఇంగ్లండ్‌కు ఇచ్చిన ప్రాధాన్యత.. విండీస్, సౌతాఫ్రికా జట్లకు ఇవ్వలేదని.. ఇది వివక్షే అంటూ



ఐసీసీపై ఆరోపణలు చేశాడు.ఈ ఆరోపణలపై ఐసీసీ( తాజాగా స్పందించింది. ' వెస్టిండీస్, సౌతాఫ్రికా ఆటగాళ్లు, కోచ్‌లు, సహాయక సిబ్బంది, వారి కుటుంబాలు ప్రపంచ కప్‌లో వారి ప్రయాణం ముగిసిన తర్వాత కూడా స్వదేశానికి చేరుకోకపోవడం పట్ల అసంతృప్తి చెందిన తీరును మేము అర్థం చేసుకోగలం. వారు అసంతృప్తి, అసహనం వ్యక్తం చేయడంలో అర్థం ఉంది. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధం వల్లే ఈ పరిస్థితి. అంతర్జాతీయ గగనతల ప్రయాణాలకు ఇబ్బంది కలిగింది. చార్టర్ ఫ్లైట్లు ఏర్పాటు చేయడంలోనూ ఆలస్యం జరిగింది' అని ఓ ప్రకటనలో ఐసీసీ పేర్కొంది. అలానే మైకేల్ వాన్ విమర్శలపై కూడా ఐసీసీ స్పందిస్తూ.. గగనతలంలో ఉన్న పరిస్థితులను బట్టే ఇంగ్లండ్ జట్టును ముందుగా స్వదేశానికి పంపించామని, మిగతా జట్ల ప్రయాణం గల్ఫ్ దేశాల గుండా సాగాల్సినందునే ఆలస్యం అయిందని ఐసీసీ స్పష్టం చేశాయి.

## సీక్రెట్‌గా శివమ్ దూబే రైలు జర్నీ.. అతని భార్య ఏం చేసిందంటే

ముంబై: క్రికెటర్ శివమ్ దూబే సీక్రెట్‌గా రైలు ప్రయాణం చేశాడు. అహ్మదాబాద్‌లో టీ20 వరల్డ్‌కప్ ఫైనల్ ముగిసిన తర్వాత.. టీమిండియా క్రికెటర్ శివమ్ దూబే తన భార్య, పిల్లలతో కలిసి రైలులో ముంబైకి ప్రయాణించాడు. సోమవారం ముంబైకి వెళ్లాల్సిన అన్ని విమానాలు పూర్తిగా బుక్ కావడంతో.. రైలులో ప్రయాణం చేయాలని దూబేతో పాటు అతని భార్య అంజుమ్ నిర్ణయించారు. దీని కోసం ఓ స్నేహితుడి సహాయం కూడా వాళ్లు తీసుకున్నారు.ఫ్లయిట్లు అన్నీ బుక్ కావడం వల్ల.. తెల్లవారుజామునే అహ్మదాబాద్ నుంచి ముంబైకి రైలులో వెళ్లాలని క్రికెటర్ డిసైడయ్యాడు. తలకు టోపీ, ముఖానికి మాస్క్, ఫుల్ స్లీవ్ టీషర్ట్ వేసుకుని.. రైలు ఎక్కాడు దూబే. రైలు కదిలేముందు వచ్చి అతను తన కోచ్‌లోకి వెళ్లాడు. ఆ తర్వాత అప్పర్ బర్త్‌లోకి ఎక్కి దుప్పటి కప్పి పడుకున్నాడు. సుమారు 8 గంటల పాటు రైలు జర్నీ చేసేందుకు దూబే ప్రిపేరయ్యాడు. కానీ టికెట్ చెకింగ్ కోసం టీటీఈ వచ్చినప్పుడు .. అక్కడ కొంత సేపు ఆందోళనకర వాతావరణం నెలకొన్నది.ప్రయాణికుల్లో క్రికెటర్ శివం దూబే ఉన్నారా అని ఆ టికెట్ చెకర్ గట్టిగా అరిచాడు. అయితే అక్కడే ఉన్న అతని భార్య అంజుమ్ జోక్యం చేసుకుని, లేదు లేదు.. అతను ఇక్కడెలా ఉంటాడని అనేసింది. ఆ మాటలు విన్న టీసీ అక్కడ నుంచి వెళ్లిపోయాడు. ఇక ట్రైన్ దిగే సమయంలో ముంబై పోలీసులు సహాయాన్ని



కోరాడు దూబే.వాస్తవానికి శివమ్ దూబే ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతాడేమో అని పోలీసులు అనుకున్నారు, కానీ ట్రైన్ ద్వారా వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు కొంత ఆశ్చర్యానికి గురయ్యారు. అయితే ట్రైన్ దిగిన తర్వాత అక్కడ పోలీసులు ఎస్కార్ట్ కల్పించడంతో ఈజీగా దూబే ఇంటికి చేరుకున్నాడు. రైలులో దూబే ప్రయాణిస్తున్న విషయాన్ని బహిరంగంగా చెప్పకుండానే .. అభిమానుల తాకిడి నుంచి తప్పించుకుని జర్నీ చేశారు.

## ఆటగాళ్ల భద్రతే ముఖ్యం.. విండీస్, దక్షిణాఫ్రికా క్రికెటర్ల అంశంపై ఐసీసీ ప్రకటన



దుబాయ్: టీ20 వరల్డ్‌కప్‌లో పాల్గొని ఇరాన్ వార్ వల్ల కొన్ని విదేశీ జట్లు ఇండియాలోనే చిక్కుకున్నాయి. దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ ప్లేయర్లు ఇంకా ఇంటికి వెళ్లలేకపోతున్నారు. అయితే ఈ అంశంపై ఇవాళ అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఎఅఅ) కీలక ప్రకటన చేసింది. విండీస్, సఫారీ క్రికెటర్ల ఆవేశాన్ని అర్థం చేసుకున్నట్లు చెప్పింది. ఆ దేశ ఆటగాళ్లకు ఐసీసీ తన సంఘీభావాన్ని ప్రకటించింది. కానీ భద్రతను దృష్టిలో పెట్టుకుని క్రికెటర్లకు ఏర్పాట్లు చేసినట్లు ఐసీసీ పేర్కొన్నది. టీ20 వరల్డ్‌కప్‌లో సూపర్ 8 స్టేజ్ వరకు వెస్టిండీస్ ఆడింది, ఇక సెమీస్ వరకు దక్షిణాఫ్రికా ఆడిన విషయం తెలిసిందే.కానీ ఇరాన్ సంక్షోభం వల్ల విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో విండీస్, దక్షిణాఫ్రికా క్రికెటర్లు కొందరు ఇండియాలోనే ఉండిపోయారు. అయితే బుధవారం రాత్రి వరకు దక్షిణాఫ్రికా క్రికెటర్లు తమ స్వదేశానికి వెళ్లే ఏర్పాటు చేసినట్లు ఐసీసీ తెలిపింది. మరో 36 గంటల్లో దక్షిణాఫ్రికా క్రికెటర్లు పయనం గురించి ఏర్పాట్లు చేసినట్లు ఐసీసీ పేర్కొన్నది. ఇక విండీస్‌కు చెందిన 9 మంది ఆటగాళ్లు ఇప్పటికే వెళ్లిపోయారు. మరో 16 మంది క్రికెటర్ల ప్రయాణం కోసం కమర్షియల్ ఫ్లయిట్స్‌ను బుక్ చేసినట్లు ఐసీసీ తన ప్రకటనలో పేర్కొన్నది.వెండీస్ , దక్షిణాఫ్రికా తమ చివరి మ్యాచ్‌లను కోల్‌కతాలో ఆడాయి. అయితే అక్కడ నుంచి ఛార్టర్ ఫ్లయిట్ రద్దు కావడంతో ఐసీసీ కొత్తగా కమర్షియల్ ఫ్లయిట్లను బుక్ చేసింది. సహకరించిన ప్లేయర్లు, మేనేజ్మెంట్, బోర్డులకు ఐసీసీ థ్యాంక్స్ చెప్పింది. కష్ట సమయంలో చాలా ఓపికగా ఉన్నట్లు పేర్కొన్నది. ఆయా క్రికెట్ మేనేజ్మెంట్లతో తమ బృందం నిత్యం టచ్‌లోనే ఉన్నట్లు ఐసీసీ తన ప్రకటనలో చెప్పింది.

## మిచెల్‌కు అర్ష్‌దీప్ సారీ చెప్పాల్సిన అవసరమే లేదు: గంభీర్

టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్, టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ మధ్య కాస్త ఉద్రిక్తత నెలకొన్న సంగతి తెలిసిందే. మిచెల్ మీదకు అర్ష్‌దీప్ బంతి విసిరి క్షమాపణలు కూడా చెప్పకపోవడంతో వాతావరణం వేడెక్కింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కలగజేసుకుని మిచెల్‌కు సర్దిచెప్పడంతో వివాదం ముగిసింది. మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్, మిచెల్ కలిసి మీడియాతో చిట్ చాట్ చేశారు. మిచెల్‌ను క్షమాపణలు కోరుతూ అర్ష్‌దీప్ వివాదానికి తెరదించాడు. అయితే ఐసీసీ మాత్రం అర్ష్‌దీప్‌పై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. అతడి మ్యాచ్ ఫీజులో 15శాతం జరిమానా విధించింది. ఈ నేపథ్యంలో ఆ వివాదంపై టీమిండియా హెడ్ కోచ్ గంభీర్ స్పందించాడు.'అదేమంత సమస్యే కాదు. మీరు దేశం తరఫున ప్రాతినిధ్యం వహించేటప్పుడు దూకుడు చూపించాల్సిన అవసరం ఉంటుంది. బంతిని విసిరితే తప్పేంటి? వరుసగా రెండు సిక్స్‌లు కొట్టించుకోవాలని ఏ బౌలర్ అనుకోడు కదా.. ఆ తర్వాతి బంతికి అర్ష్‌దీప్ అలా చేశాడు. నా ప్లేయర్ల నుంచి నేను ఇలాంటిదే కోరుకుంటా. అందులో ఎలాంటి తప్పు లేదు. ఒకవేళ అతడు సారీ చెప్పకపోయినా సరే.. ఇబ్బందేమీ లేదు. క్షమాపణలు చెప్పాల్సిన అవసరం కూడా లేదు. అయితే సారీ చెప్పి మంచి పనే చేశాడు. మైదానంలోకి దిగాక ఎవరూ స్నేహితులు ఉండరు. ఎవరూ శత్రువులు కూడా కారు. దేశం కోసం ఆడేటప్పుడు ఇలాంటివి జరుగుతుంటాయి. కానీ సోషల్ మీడియా తరంలో ప్రతిదీ తప్పుబట్టడమే అవుతోంది' అని గంభీర్ స్పష్టం చేశాడు.






# నెట్టింట రామాయణం ఫోటోలు

## అవి నకిలీవంటూ చిత్రబృందం కామెంట్






భారీ బడ్జెట్‌తో బాలీవుడ్ నుంచి రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం'కు సంబంధించి సోషల్ మీడియాలో ఒక ఫొటో తెగ వైరలవుతున్నాయి. ఈ సినిమా షూటింగ్ సెట్స్ నుంచి రాముడిగా నటిస్తున్న రణబీర్‌తో పాటు సీతగా నటిస్తున్న సాయి పల్లవిల ఫొటోలు లీక్ అయ్యాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అయితే ఈ ప్రచారంపై చిత్రబృందం స్పందిస్తూ.. ఆ ఫొటోలు నకిలివని.. అవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో సృష్టించిన ఫేస్-స్వాప్ చిత్రాలని చిత్రబృందం తెలిపింది. 2015లో ప్రసారమైన 'సియా కే రామ్' సీరియల్‌లోని స్టిల్స్‌ను తీసుకుని, అందులోని నటీనటుల ముఖాలకు బదులుగా రణబీర్, సాయి పల్లవి ముఖాలను ఆకతాయిలు ఎడిట్ చేసినట్లు చిత్రబృందం తెలిపింది.నితీష్ తివారీ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రంలో రణబీర్ కపూర్, సాయి పల్లవితో పాటు రావణుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఈ భారీ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో మొదటి భాగం 2026 దీపావళికి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉండగా అధికారిక పోస్టర్లు త్వరలోనే విడుదల కానున్నాయి.



# గోపీచంద్ మూవీలో రీతూవర్మ

హీరో గోపీచంద్ మరో ప్రతిష్టాత్మక చిత్రంతో అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. సంకల్ప్‌రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. గోపీచంద్ 33వ చిత్రంగా ఇది ప్రచారంలో ఉంది. భారీ బ్జడెట్‌తో రానున్న ఈ సినిమాలో రీతు వర్మను హీరోయిన్‌గా ఎంపిక చేశారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఆమె పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో రీతూ 'సత్యవతి' అనే పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు.పోస్టర్‌లో ఆమె లుక్ పవర్‌ఫుల్‌గా, పాత్రకు తగ్గట్టుగా వైవిధ్యంగా కనిపిస్తోంది. 7వ శతాబ్దానికి చెందిన, చరిత్రలో పెద్దగా వెలుగులోకి రాని ఓ యదార్థ సంఘటన నేపథ్యంలో ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతుండటం విశేషం. మరింత సమాచారం, ఇతర నటీనటుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.




# ప్రభాస్ స్పిరిట్ కోసం అభిమానుల ఎదురుచూపు

## యాక్షన్ డ్రామాతో పాటీ లవ సెంటిమెంట్స్




రాజాసాబ్ డిజాస్టర్‌తో ఇప్పుడు ప్రభాస్ అభిమానులు ఆయన తదుపరి సినిమా స్పిరిట్ కోసం తెగ ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్‌లలో ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా స్పిరిట్ అభిమానుల అంచనాలకు తగ్గట్లుగా రూపొందించడంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రయత్నిస్తున్నారు. ఈ చిత్రం ఒక పవర్‌ఫుల్ కాప్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ నటి తృప్తి దిమ్రి నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ప్రస్తుత షెడ్యూల్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణ జరుగుతుండగా, అది పూర్తయ్యిన వెంటనే ఒక గ్రాండ్ సాంగ్‌ను షూట్ చేయాలని చిత్రబృందం ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ పాట సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా ఈ సాంగ్‌లో ప్రభాస్ మాస్ స్టెప్స్‌తో పాటు తృప్తి దిమ్రి గ్లామర్ కూడా హైలైట్‌గా ఉండనుందని చెబుతున్నారు. భారీ సెట్స్, గ్రాండ్ విజువల్స్‌తో ఈ పాటను తెరకెక్కించేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇక 'స్పిరిట్' సినిమా మొత్తంగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఇందులో ప్రభాస్ ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా ప్రభాస్ లుక్ పూర్తిగా వైల్డ్ అండ్ మాస్ అవతార్‌లో ఉండటంతో అభిమానుల్లో ఈ సినిమాపై హైప్ మరింత పెరిగింది. కథలోని ఎమోషన్, యాక్షన్‌కు తగ్గట్టుగా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రత్యేకంగా ఉండబోతుందని సమాచారం. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను టి-సిరీస్‌తో పాటు భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కథ విషయానికి వస్తే, 'స్పిరిట్' మెయిన్ కాన్సెప్ట్ పూర్తిగా కొత్తగా ఉండబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తన స్టైల్‌కు తగ్గట్టుగా రియలిస్టిక్ యాక్షన్‌తో పాటు గట్టి ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఈ సినిమాలో చూపించనున్నారని టాక్ వినిపిస్తోంది.

# దివ్యాంగురాలికి పుష్ప అండ

## జీవితాంతం నెలకు రూ. 7,500 సాయం ప్రకటన

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో గత నెల 28న జరిగిన బాణసంచా తయారీ కేంద్రం అగ్నిప్రమాదం అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘోర ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయి అనాథగా మిగిలిన మానసిక దివ్యాంగురాలు కడింపల్లి దుర్గ దీనస్థితి సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ హృదయ విదారక గాథపై స్పందించిన టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్, ఆమెకు అండగా ఉంటానని మాట ఇచ్చారు. దుర్గ పోషణ కోసం తన వంతు సహాయంగా జీవితాంతం ప్రతి నెలా రూ. 7,500 ఆమె బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు అల్లు అర్జున్ ప్రకటించారు. బన్నీ వాసు పర్యవేక్షణలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు నేరుగా దుర్గ నివాసానికి వెళ్లి, ఆమె కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, భవిష్యత్తులోనూ ఆమెకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న ఒక దివ్యాంగురాలికి అండగా నిలిచి మనసును చాటుకోవడంతో అభిమానులు మరియు స్థానికులు ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



# రామ్‌చరణ్ కోసం రెండు వర్షన్లలో కథ

## దర్శకుడు సుకుమార్ స్పష్టీకరణ



రామ్‌చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఆర్సీ 17'గా ఇది ప్రచారంలో ఉంది. ఇటీవల ఈ సినిమా గురించి సుకుమార్ అసిస్టెంట్, దర్శకుడు హుస్సేన్ షా కిరణ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ చేసిన కామెంట్స్ అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. తాజాగా ఆయన తన కామెంట్స్‌పై క్లారిటీ ఇచ్చారు. రామ్ చరణ్ సినిమా కోసం రెండు కథలు రాస్తున్నట్లు హుస్సేన్ షా చెప్పారు. దీంతో కథ ఇంకా ÷నైల్ కాలేదని, సినిమా సెట్స్ పైకి వెళ్లడానికి చాలా సమయం పడుతుందేమోనని మెగా అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా ఆ కామెంట్స్‌పై ఆయన క్లారిటీ ఇచ్చారు. రెండు కథలు కాదని.. ఒకే కథ రెండు వెర్షన్‌లు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. వాటిలో అత్యుత్తమమైన దాన్ని ఎంపిక చేసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ఆర్సీ17 చిత్రానికి సంబంధించిన కథ ఇప్పటికే పూర్తిగా లాక్ అయిందని, సినిమా ఆలస్యం అవుతుందన్న వార్తల్లో వాస్తవం లేదని అన్నారు. 'రంగస్థలం' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సుకుమార్ - రామ్‌చరణ్ కాంబినేషన్‌లో రానుండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చరణ్ 'పెద్ది'తో బిజీగా ఉన్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**